


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





కృషితోనే కలలు నెరవేరతాయి 2
సీఎం చంద్రబాబు

# లక్ష్య సాధనకు ఊతమివ్వండి




- అభివృద్ధి.. సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన 2
- రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు ఇవే..
- క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను బ్యాంకర్లు అధిగమించాలి
- సౌత్ ఇండియాలో మనమే మేటి కావాలి
- రాష్ట్రానికి రూ.వేల కోట్ల ప్రాజెక్టులు వస్తున్నాయి
- ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి
- బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు
- 2025-26కు రూ.6.6 లక్షల కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ
- గత ఏడాదికంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం



3

## 'ద సీబీఎన్ వే' పుస్తకం

రచయిత సత్యేంద్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

## ఉగ్రవాదం అణిచివేతకు.. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

- తేదీ, సమయం, టార్గెట్లను సైన్యమే నిర్ణయిస్తుంది
- ప్రధాని మోదీ స్పష్టీకరణ

14



## డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియలో కీలక అప్‌డేట్



- ఆన్‌లైన్ దరఖాస్తు పార్ట్2 కింద సర్టిఫికెట్ల అప్‌లోడ్ ఇప్పుడు ఐచ్ఛికం
- ధ్రువీకరణ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించాలి
- అభ్యర్థులు అంకితభావంతో సన్నద్ధమై విజయం సాధించాలి
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్

2

## ఉర్సా కంపెనీపై సాక్షి తప్పుడు రాతలు

- రూపాయికి కేటాయించామని విషప్రచారమా?
- అబద్ధాలుగా తేలితే ముక్కు నేలకు రాయాలి
- చంద్రబాబు ఫొటోకు పాలాభిషేకం చేయాలి
- పౌరుషం ఉంటే సవాల్‌ను స్వీకరించాలి
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



6

## కూటమి పాలనలో 'గిరి' బతుకుల్లో వెలుగులు

- ఏజెన్సీ ప్రాంతాల్లో రూ.1300 కోట్లతో పనులు
- లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగుకు చర్యలు
- రూ.1000 కోట్లతో రహదారుల అభివృద్ధి
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

7

## మోదీ సభను విజయవంతం చేద్దాం

- రాజధాని అమరావతితోనే రాష్ట్ర భవిష్యత్తు
- మూడు రాజధానుల పేరుతో మోసం చేసిన జగన్ రెడ్డి
- పునర్నిర్మాణ సభను సక్సెస్ చేసి అమరావతికి మద్దతు తెలుపుదాం
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు
- ప్రధాని పర్యటనపై కూటమి నేతలతో సమీక్ష

3

## పనుల్లో వేగం పెంచాలి

- సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవాలి
- హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు జూన్ నాటికి పూర్తికావాలి



- 2026 జూన్‌కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తవ్వాలి
- ఆలస్యమైతే నిర్మాణ సంస్థలు, అధికారులపై చర్యలు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష

4

## అంతర్జాతీయ స్థాయి నగరంగా అమరావతి

- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రధాని మోదీ పర్యటనకు ఏర్పాట్లు 90 శాతం పూర్తి
- మిగిలిన పనులు నేటికి పూర్తిచేస్తాం



- రూ.43 వేల కోట్ల పనులకు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- పురపాలక మంత్రి నారాయణ వెల్లడి
- అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

3

## విశాఖలో బ్రాండెక్స్‌కు రూపాయికే ఎకరం ఇచ్చిన వైయస్

| వ.నెం | కంపెనీ | ప్రదేశం | ఎకరాలు | ధర (ఎకరా) | ఇచ్చినవారు |
|---|---|---|---|---|---|
| 1 | బ్రాండెక్స్ | విశాఖ | 1000 | రూపాయి | వైయస్ |
| 2 | అపాచీ | నెల్లూరు | 100 | రూపాయి | వైయస్ |
| 3 | అపోలో హాస్పిటల్ | చిత్తూరు | 48 | 3.42 లక్షలు | వైయస్ |
| 4 | అదానీ డేటా సెంటర్ | విశాఖ | 190 | కోటి | జగన్ |
| 5 | శారదా పీఠం | విశాఖ | 15 | లక్ష | జగన్ |
| 6 | వైసీపీ పార్టీ ఆఫీసులకు | రాష్ట్రంలో | 44 | లీజు రూ.1000 | జగన్ |
| 7 | ఉర్సా డేటా సెంటర్ | విశాఖ | 3.5 | కోటి | చంద్రబాబు |

ఉర్సా డేటా సెంటర్‌కి ఎకరా 99 పైసలకే ఇచ్చారని జగన్ ప్రకటన పచ్చి అబద్ధం, నిరాధారం

# లక్ష్య సాధనకు ఊతమివ్వండి

- అభివృద్ధి.. సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన
- రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు ఇవే..
- క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను బ్యాంకర్లు అధిగమించాలి
- సౌత్ ఇండియాలో మనమే మేటి కావాలి
- రాష్ట్రానికి రూ.వేల కోట్ల ప్రాజెక్టులు వస్తున్నాయి
- ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి
- బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు
- 2025-26కు రూ.6.6 లక్షల కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ
- గత ఏడాదికంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం




అమరావతి (చైతన్య రథం): వచ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడు తున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే, మరోవైపు 2029నాటికి పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరుశాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు.

సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని సూచించారు.

### ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:

తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

### బ్యాంకుల సహకారంతోనే పురోగతి

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏరంగం పురోగతి సాధిం చాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చంద్ర బాబు అన్నారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

### అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందు తోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయల సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమని సీఎం చంద్రబాబు కోరారు.

### అన్నివర్గాలకు విరివిగా రుణాలు

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు అన్నారు.

### లక్ష్యాన్నిమించి క్రెడిట్ ప్లాన్ అమలు

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

### వ్యవసాయరంగం

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యంకాగా, అంతకుమించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

### ఎంఎస్ఎంఈలు

రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికిగాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంట్రప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంట్రప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంట్రప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.

### వృద్ధిశాతం తగ్గడంపై ప్రశ్నించిన ఆర్థిక మంత్రి

మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో లక్ష్యంలో వృద్ధి 133శాతం, 2022-23లో 163శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.

### 2025-2026 క్రెడిట్ ప్లాన్ ఇలా..

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

## కృషితోనే కలలు నెరవేరతాయి

**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయకృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

# డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియలో కీలక అప్‌డేట్

- ఆన్‌లైన్ దరఖాస్తు పార్ట్2 కింద సర్టిఫికెట్ల అప్‌లోడ్ ఇప్పుడు ఐచ్ఛికం
- ధ్రువీకరణ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించాలి
- అభ్యర్థులు అంకితభావంతో సన్నద్ధమై విజయం సాధించాలి
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్


అమరావతి (చైతన్యరథం): డీఎస్సీ ఆశావహులు పరీక్షలపై దృష్టి కేంద్రీకరించి ఏకాగ్రతతో సన్నద్ధం కావాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సూచించారు. దరఖాస్తుల అప్‌లోడ్ సమయంలో ముఖ్య విషయాలు జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో మంత్రి నారా లోకేష్ మంగళవారం ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో కీలక అప్‌డేట్ ఇచ్చారు. డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తు పార్ట్ 2 కింద సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయడం ఇప్పుడు ఐచ్ఛికమని తెలిపారు. అయితే సర్టిఫికెట్ల ధ్రువీకరణ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించారు. డీఎస్సీ అర్హత కోసం నిర్ణయించిన గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్కుల ప్రమాణాలు టెట్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసే సమయంలో ముఖ్యమైన విషయాలను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలని మంత్రి సూచించారు. అలాగే అంకితభావంతో చదివి ఈ డీఎస్సీలో అభ్యర్థులు విజయం సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

కాగా, ఈ నెల 20న ఏపీ పాఠశాల విద్యాశాఖ మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన



విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు.

చైతన్యరథం




# 'ద సీబీఎన్ వే' పుస్తకం

## రచయిత సత్యేంద్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): 'ద సీబీఎన్ వే.. ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఇన్ఫోలోబ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పసలపూడి సత్యేంద్ర రచించిన పుస్తకాన్ని సీఎం చంద్రబాబు సచివాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. చంద్రబాబు 75 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని ఆయన విద్యాభ్యాసం, రాజకీయ నేపథ్యం, చేపట్టిన ప్రాజెక్టులు, ఐటీ పాలసీ, ఈ-గవర్నెన్స్, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు, వృద్ధిరేటు పెరుగుదలకు తీసుకున్న చర్యలు, పీపీపీ విధానం, వ్యవసాయంలో సాంకేతికతను తెచ్చి రైతుల ఆదాయం పెంపుదల, బుడమేరు వరదల సమయంలో టెక్నాలజీ వినియోగించి బాధితులను ఆదుకున్న ఘటనలు, విజన్ 2020, విజన్ 2047 వంటి వాటి గురించి పుస్తకంలో సత్యేంద్ర వివరించారు. మొత్తం 3 విభాగాలుగా 15 అధ్యాయాల్లో పుస్తకాన్ని రచించారు. చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ కంపెనీల కారణంగా తాను హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం పొందినట్లు సత్యేంద్ర వివరించారు. సత్యేంద్ర స్వస్థలం కాకినాడ. అవకాశాలను అందిపుచ్చుకుని తాను మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగినట్టు సత్యేంద్ర తెలిపారు.





రాజ్యసభ స్థానానికి కూటమి అభ్యర్థిగా ఎంపికైన బీజేపీ నేత పాక వెంకట సత్యనారాయణ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేషన్ వేసేందుకు శాసనసభకు వచ్చిన వెంకటసత్యనారాయణ సీఎంను కలిసినపుడు.. సత్యనారాయణకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సత్యనారాయణ కుటుంబీకులు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాసరావు, ఈశ్వరరావు, పార్థసారథి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు ఉన్నారు.

# రాజ్యసభ అభ్యర్థిగా పాకా నామినేషన్

అమరావతి (చైతన్యరథం): రాజ్యసభ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా బీజేపీ నాయకుడు పాకా వెంకట సత్యనారాయణ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి వనితారాణికి పాకా నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్థాయి నగరంగా అమరావతి

- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రధాని మోదీ పర్యటనకు ఏర్పాట్లు 90 శాతం పూర్తి
- మిగిలిన పనులు నేటికి పూర్తిచేస్తాం
- రూ.43 వేల కోట్ల పనులకు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- పురపాలక మంత్రి నారాయణ వెల్లడి
- అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన



అమరావతి (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను బుధవారానికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంగళవారం మంత్రి నారాయణ పరిశీలించారు. సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. మే 2 న సాయంత్రం 3.25 కి ప్రధాని అమరావతి వస్తారు. రూ.43 వేల కోట్ల పనులకు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించామని మంత్రి నారాయణ తెలిపారు.

గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. గత ప్రభుత్వం కాంట్రాక్టర్ల అగ్రిమెంట్‌లు క్లోజ్ చేయలేదు. రివర్స్ టెండరింగ్, జ్యుడిషియల్ ప్రివ్యూ తీసుకొచ్చింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మళ్ళీ మా ప్రభుత్వం రాగానే అమరావతి పనులు ప్రారంభించాం. రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవంలో భాగంగా రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం.

సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం చంద్రబాబు రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతి పై పార్లమెంట్లో చట్టం చేయాలని రైతులు కోరారు. రాజధానికి చట్టబద్ధత అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారనినారాయణ తెలిపారు

- రాజధాని అమరావతితోనే రాష్ట్ర భవిష్యత్తు
- మూడు రాజధానుల పేరుతో మోసం చేసిన జగన్‌రెడ్డి
- పునర్నిర్మాణ సభను సక్సెస్ చేసి అమరావతికి మద్దతు తెలుపుదాం
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు
- ప్రధాని పర్యటనపై కూటమి నేతలతో సమీక్ష

# మోదీ సభను విజయవంతం చేద్దాం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న...ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొనే... అమరావతి రాజధాని పునర్నిర్మాణ సభను విజయవంతం చేద్దామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రధాని సభను విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి తాడేపల్లి మున్సిపాలిటీ, రూరల్, దుగ్గిరాల ప్రాంత కూటమి నేతలతో మంగళవారం మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి గొట్టిపాటి..సభను విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో ముందుకువెళ్లాలని సూచించారు. రాజధాని అమరావతితోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆధారపడి ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి అమరావతి నిర్మాణాన్ని అర్ధంతరంగా ఆపేసి, ఐదేళువెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానులంటూ ప్రజలందరినీ జగన్ మోసం చేశారని దుయ్యబట్టారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణంతోనే ఆంధ్రప్రదేశ్ యువతకు భవిత, భవిష్యత్తుకు భరోసా అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ బాధ్యత తీసుకున్నారని వెల్లడించారు. రాజధానిలో కీలక ప్రాంతాలైన తాడేపల్లి మున్సిపాలిటీ, రూరల్‌లతోపాటు దుగ్గిరాల ప్రాంతం నుంచి ప్రతి కుటుంబం.. అమరావతి పునర్నిర్మాణం సందర్భంగా మే 2వ తేదీ జరిగే ప్రధాని నరేంద్రమోదీ సభలోపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సభను విజయవంతం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకి, రాజధాని అమరావతికి మద్దతు తెలియజేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. అదే విధంగా భారీఎత్తున జరిగే పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడానికి లక్షలాదిగా తరలి వచ్చే కూటమి కార్యకర్తలతో పాటు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.



# పనుల్లో వేగం పెంచాలి

- సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవాలి
- హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు జూన్ నాటికి పూర్తికావాలి
- 2026 జూన్‌కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తవ్వాలి
- ఆలస్యమైతే నిర్మాణ సంస్థలు, అధికారులపై చర్యలు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది జూన్ నాటికి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు, 2026 జూన్‌కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా, సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవాలని అధికారులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో పోలవరం ప్రాజెక్ట్, వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులపై ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో మంత్రితో పాటు ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇటీవలే హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించినప్పుడు పనులు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరగడం లేదనే విషయం వెల్లడయిందన్నారు. సీజన్ మొదలయ్యే నాటికి హంద్రీనీవా ప్రధాన కాలువ మొదటి దశ పనులు పూర్తవ్వాలని అధికారులు, నిర్మాణ ఏజెన్సీలకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి, హంద్రీనీవా ప్రాజెక్టు పనులపై సమీక్ష చేస్తారని అందుకు తగ్గట్టుగా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

పోలవరం ఎడమ కాలువ పనులైతే నత్తనడకన సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసేలా, మెషినరీ, డంపర్లు, ఎక్స్‌కవేటర్లు, బ్యాచింగ్ ప్లాంట్లు, రోలర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్మాణ ఏజెన్సీలను ఆదేశించారు. ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తికాకపోతే ఏజెన్సీలు, సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిపుణుల కమిటీ పోలవరం ప్రాజెక్టును సందర్శించనుందని, ఈ లోగా ఈసీఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించిన డిజైన్స్ తీసుకోవాలని పోలవరం సీఈకు మంత్రి నిమ్మల సూచించారు. ముందుగా గ్యాప్-1 లో ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ పనులు పూర్తిచేసేలా డిజైన్స్ తీసుకోవాలని, వెంటనే గ్యాప్-2 పనులు కూడా మొదలుపెట్టేలా నిపుణుల కమిటీ నుండి అనుమతులు పొందాలని సూచించారు. ప్రస్తుతం గ్యాప్ 2లో డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చురుకుగానే జరుగుతున్నాయని, ఇప్పటికి రెండు కట్టర్లు, రెండు గ్రాబర్ల సాయంతో 217 మీటర్లు నిర్మాణం పూర్తయిందని, మే మొదటి వారంలో మూడో కట్టర్‌తో పనులు మొదలుపెడతామని ప్రాజెక్టు అధికారులు మంత్రికి తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం మొదలయ్యే లోపు ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం పనులను మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు, ఏజెన్సీ ప్రతినిధులకు మంత్రి సూచించారు.

ఇక వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్-2 లో బెంచింగ్, లైనింగ్ పనులకు సంబంధించి, ఏప్రిల్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోకపోవడంపై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ కు వెను వెంటనే 10 రోజులలో టెండర్లు పిలిచి, పనులను వెంటనే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే సమీక్ష నాటికి ఆయా ప్రాజెక్టుల పనుల్లో పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని సభను సక్సెస్ చేయాలి

### - కూటమి ఎమ్మెల్యేలు, నేతల సమావేశంలో మంత్రి నాదెండ్ల



ఏలూరు (చైతన్యరథం): రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని కూటమి నాయకులకు ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు ఇచ్చారు. ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా నాయకులతో మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి నాదెండ్ల సమీక్షించారు. సభను విజయవంతం చేయాలని దిశా నిర్దేశించారు. అనంతరం రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ఆనాడు రాజధాని అమరావతి నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు పెద్ద మనసుతో 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా అందించారన్నారు. రాజధాని పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసి, పనులు జరుగుతున్న దశలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అమరావతిపై అక్కసుతో పనులను నిలిపివేసి, 3 రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చిందన్నారు. జగన్ మూడు ముక్కలాటను ప్రజలెవరూ నమ్మలేదని, అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఎంతో సహనంతో ఉద్యమాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి పనులు మళ్ళీ మొదలు పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు మే, 2వ తేదీన అమరావతి వస్తున్నారన్నారు. ప్రధానిని ఘనంగా స్వాగతించాలని, ఏలూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని మంత్రి నాదెండ్ల కోరారు. మంచి రాజధాని ఉన్నప్పుడే రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా బస్సులను ఏర్పాటుచేశామని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**సిద్ధంగా 5 కోట్ల గోనెసంచులు**

రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా 5 కోట్ల గోనె సంచులను సిద్ధంగా ఉంచామన్నారు. గతంలో ఎకరాకు 30 నుండి 32 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో 64 నుండి 70 బస్తాల దిగుబడి వస్తున్నదని, ఇది మంచి పరిణామమన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్లో 10 వేల కోట్ల రూపాయలకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్ము జమచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకూడదు

### - అధికారులకు మంత్రి డోలా ఆదేశం



ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): వేసవిలో తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు.

మంగళవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నీటి సరఫరా వివరాలు, సమస్యలపై అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. టంగుటూరు, పొన్నలూరు, జరుగుమల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు.ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్య ఉండకూడదు.

నీటి సరఫరాకు ఎక్కడైనా సమస్యలు తలెత్తితే అధికారులు అందుబాటులో ఉండి వెంటనే పరిష్కరించాలి. అదే విధంగా పొలాల్లో పశువులకు నీరందించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి డోలా ఆదేశించారు.

చైతన్యరథం

# తెలుగు జాతి ఖ్యాతి వెలిగే జ్యోతి అమరావతి!



చంద్రబాబు నాయుడు తలంపుల నుంచి వికసించిన అందమైన అద్భుతమైన నిర్మాణ నగరి అమరావతి. మన పురాణేతిహాసాలతో దేవేంద్రుడి రాజధానిగా అభివర్ణింపబడ్డ నగరం అమరావతి. అమరలింగేశ్వరుడు కొలువైవున్న నగరం అమరావతి. క్రీస్తు పూర్వమే భరత ఖండంలో సువిశాల సామ్రాజ్యానికి రాజధానిగా వెలుగొందిన నగరం, గౌతమ బుద్ధుని పాద స్పర్శతో పునీతమైన నగరం అమరావతి. అమరావతి నగర నిర్మాణమైతే తెలుగుజాతి ఖ్యాతి అఖండ దేశాలలో చెరగని ముద్ర, చరితార్థుడై చిరస్మరణీయుడై చంద్రబాబు కీర్తి ఆచంద్రతారార్కమై వెలుగొందున్. కృష్ణవేణి చెంత, దుర్గాదేవి ఆశీస్సులతో, పానకాల నరసింహుని శక్తి, భూదేవి దీవెనలతో ఐదు కోట్ల తెలుగునాడు కలల ప్రజారాజధాని నిర్మాణం అమరావతి. నాడు సనాతనపు ధర్మ సంస్కృతికి, కూచిపూడి నాట్యంతో విరాజిల్లిన నగరం అమరావతి. నేడు ఐదు కోట్ల తెలుగునాడు ప్రజల కలలను సాకారం చేస్తూ పురుడు పోసుకుంటున్న మహానగర నిర్మాణమే అమరావతి. పర్యావరణాన్ని, పచ్చదనాన్ని పెంపుదించుకొంటూ పరిపాలన కేంద్రాలను, మానవ వనరులను సముపార్జించుకున్న సమాచార సాంకేతిక స్వర్ణమందిరం అమరావతి. ఉన్నత జీవన ప్రమాణ ఉపాదులకు ఉషోదయం, నింగిని తాకే మేడలు, నిముషాల్లో ప్రయాణాలు అన్ని వసతులు అమర్చే నందనం అమరావతి. కాలం గీసిన చిత్రం, చరిత్ర చెక్కిన శిల్పం -అమరావతి. తెలుగువారి మనోబలం, తెలుగు జాతి భవితవ్యం -అమరావతి. చంద్రకాంతి చల్లదనం, ఆచంద్రార్కం నిలిచే అసమాన సౌంధర్య నగరి అమరావతి. చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిన నాటి అమరావతే నేటి ఆంధ్రుల అపురూప రాజధాని అమరావతి. సంస్కృతికి కేంద్రమై, ధాన్యకటకమై దక్షిణ దేశానికంతటికీ నాగరికత పంచిన అమరావతి. ఆంధ్రుల వైభవం, ఐదు కోట్ల ఆంధ్రుల సుందర సుదూర స్వప్న మహానగరం అమరావతి. తెలుగుజాతి కీర్తికోసం తపించే ఆశల సౌధాల నిర్మాణమే అమరావతి. పునాదిరాయితో పురుడు పోసుకున్న నవ్య ప్రగతి నగర నిర్మాణం అమరావతి. ప్రపంచ విశ్వ నగరాలను తలదన్నేరీతిలో సకల సౌకర్యాల సాంకేతికతో నిర్మాణమవుతున్న ప్రగతి రథం అమరావతి. తెలుగు ప్రజల ఆశల, ఆకాంక్షల కొలువుల నెలవు -అమరావతి నగర నిర్మాణం. తెలుగుతల్లి ముద్దుబిడ్డల ఉజ్వల భవిష్యత్ జాడ -అమరావతి. ఐదు కోట్ల ప్రజల హృదయవాణి అమరావతి. నవ్యాంధ్ర నడిబొడ్డున మహానగర నిర్మాణం అమరావతి. ఉదయించే సూర్య ప్రభాతాలతో, అస్తమించే అరుణ కిరణాలతో నవ్యాంధ్రుల ఘన చరిత -అమరావతి. గౌతమ బుద్ధుడు సందర్శించిన అమరేంద్రపురి అమరావతి. మొన్నటి కలలు, చెలరేగిన నిన్నటి ఊహలు సాకార ప్రణాళికలై ఐదుకోట్ల హృదయాలను తబ్బిబ్బుచేయనున్న అమరావతి. చరిత మరువదు నిజము, మన అమరావతి చరిత్ర ఘనము. అమరేశ్వరుడు వెలసిన అమరావతి. బౌద్ధ భిక్షువులు నడయాడిన నేల అమరావతి. గౌతముని ప్రవచనాలు ప్రతిధ్వనించిన పుణ్యభూమి అమరావతి. ఎన్నో కళలకు కాణాచి అమరావతి. చరిత్రలో వెయ్యేళ్లు నిలిచి భరతావనిలో భవిష్యత్తులో ఆశయ సాధనకి అలవాలం అమరావతి. ముక్కారు పంటలు పండే పంట భూములను ప్రజారాజధాని కొరకు దానమిచ్చినట్టి ధన్య జీవులు, మట్టి మనుషుల, అన్నదాతల, ధన్యచరిత అమరావతి. తెలుగు ప్రజల ప్రాణం, తెలుగు ప్రజల స్వరం అమరావతి. తెలుగుజాతి ఖ్యాతి అఖండ జ్యోతియై అమరావతి నిరంతరం వెలుగులు విరజిమ్మాలని ఆశిస్తూ ఆకాంక్షిస్తూ...

**- నీరుకొండ ప్రసాద్**

### మంత్రి కందుల దుర్గేష్‌కు

# అరుదైన గౌరవం

- **వియత్నాంలో బుద్ధుడి పవిత్ర అవశేషాల ప్రదర్శన బాధ్యతలు అప్పగింత**
- **ప్రధాని కార్యాలయం నుండి ఆదేశాలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు అరుదైన గౌరవం లభించింది. వియత్నాంలోని హోచిమిన్ నగరంలో మే 1నుండి 6వతేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమంలో భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను ఆయనకు కేంద్రం అప్పగించింది. ఈ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగిస్తూ ప్రధాని కార్యాలయం (పీఎంవో) మంగళవారం ఆదేశాలు జారీచేసింది. వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం బుద్ధుడి పవిత్ర అస్థికలు,అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హోచి మిన్ నగరంలో ప్రదర్శించాలని నిర్ణయించింది.

ఇందులో భాగంగా కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్‌లో కేంద్రం పంపించనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను మే1న న్యూఢిల్లీ నుంచి వియత్నాం ప్రదర్శనకు పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మే 6 వరకు వియత్నాంలో ప్రదర్శన జరుగనుంది. ఈ ప్రదర్శనలో బుద్ధ భగవానుడి అవశేషాలను ప్రదర్శించనున్నారు. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన పూర్తయిన తర్వాత మంత్రుల బృందం తిరిగి భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. కాగా ఈ సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# వెలిగొండకు చంద్రబాబే అండ దండ

- **ప్రాజెక్ట్ పనులకు రూ.106 కోట్లు విడుదల**
- **ఎస్సీఎల్ కంపెనీకి రూ.29.38 కోట్ల పనులు**
- **గత ప్రభుత్వంలో పూర్తి కాకుండానే జాతికి అంకితం**
- **ఐదేళ్ల పాలనలో 5 శాతం పనులు కూడా చేయని వైనం**
- **ఒక్క చంద్రబాబు హయాంలోనే 80 శాతం పనులు పూర్తి**
- **2026 జూన్ నాటికి ఆయకట్టుకు నీరందించేలా వేగవంతం**

ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల వరప్రదాయని పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌కు మూడు దశాబ్దాల క్రితం నల్లమల్ల అడవులో అంకురార్పణ చేసిన సీఎం చంద్రబాబు..నేడు ప్రాజెక్టును పూర్తిచేసే దిశగా పనుల్లో వేగం పెంచారు.గత ప్రభుత్వాల తప్పుల వల్ల ప్రాజెక్ట్ పనుల్లో ఆలస్యం జరిగింది. నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించి పనులు చేయని పాత కాంట్రాక్టర్లను ఏరివేసి కొత్త వారికి పనులు అప్పగించి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంది.ఇప్పటికే సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. త్వరలో ప్రాజెక్ట్‌ను సందర్శించను న్నట్లు అధికారులకు తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి ఇప్పటికే వెలిగొండ ప్రాజెక్ట్‌ను సందర్శించి పనులు పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన జగన్‌రెడ్డి చేష్టలను చూసి రాష్ట్ర ప్రజలంతా నవ్వుకున్నారు. వెలిగొండ నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా చెల్లించని వైసీపీ.. ప్రాజెక్ట్ పూర్తి చేసినట్టు తప్పుడు ప్రచారం చేసి పరువు పోగొట్టుకుంది. కూటమి ప్రభుత్వం ఈ 11నెలల్లో ప్రాజెక్టుకు రూ.759కోట్లు కేటాయించింది. 2026 జూన్ నాటికి వెలిగొండ ఆయకట్టు రైతాంగానికి సాగునీరందించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తాజాగా నల్లమల సాగర్ జలాశయంలో నీళ్లు నింపేందుకు వీలుగా వెలిగొండ టన్నెళ్ల నుంచి నీళ్లు తీసుకువెళ్లే కాలువల్లో అవసరమైన పనులు చేసేందుకు ప్రభుత్వం రూ.106.39 కోట్లు విడుదల చేసింది. ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి చేసేలా పాలనామోదం ఇచ్చారు.

### లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు

కృష్ణా జలాలను ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు తరలించాలనే సంకల్పంతో 1996 మార్చి 5న సీఎం చంద్రబాబు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పనులకు పునాది వేశారు. శ్రీశైలం రిజర్వాయర్ ఫోర్ షోర్ కుడిగట్టు ద్వారా గ్రావిటీతో కృష్ణా నది నుంచి 43.50 టీఎంసీల వరద జలాలను వినియోగించుకుని ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీటికి ఉపయోగించనున్నారు. అలాగే 30 ఫ్లోరైడ్ ప్రభావిత మండలాలలోని 15.25 లక్షల మందికి తాగునీరు అందించడం ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నది వరద జలాలను ముందుగా 200 మీటర్ల అప్రోచ్ కాలువతో పారిస్తారు. అక్కడి నుంచి 18.8 కి.మీ పొడవున రెండు భారీసొరంగాలను తవ్వారు. ఆసియాలోనే అతిపెద్ద సాగునీటి సొరంగాలుగా ఇవి పేరొందాయి. దోర్నాల-కర్నూలు మార్గంలోని కొత్తూరు వరకు తవ్విన ఈ రెండు టన్నెళ్ల ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని తరలించొచ్చు.కొత్తూరు నుంచి సుమారు 22 కి.మీ దూరంలో ఉన్న 'నల్లమల సాగర్'కు కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. ఈ జలాశయం నుంచి ఐదు ప్రధాన కాల్వల ద్వారా నిర్దేశిత ప్రాంతాలకు నీటిని అందిస్తారు.

### టీడీపీ హయాంలో రూ.1,319 కోట్లు ఖర్చు

2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం రూ.1,973 కోట్లు కేటాయించి రూ.1,319 కోట్లు ఖర్చు చేసింది. టన్నెల్-1 పూర్తయినా దానిలో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని టన్నెల్ -2 నుంచి తోలారు. దీనిని తొలగించాలంటేనే ఆరు నెలలు పడుతుంది. టన్నెల్-2లో ఇంకా 7 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే టన్నెల్‌లోకి 11 కిలోమీటర్ల లైనింగ్ పూర్తికావడానికి 11 ఏళ్లు పట్టింది. ఈ టన్నెళ్ల నుంచి నీటిని జలాశయానికి తరలించాలంటే 21 కిలోమీటర్ల ఫీడర్ కెనాల్ పూర్తికావాలి. సీఎం చంద్రబాబు హయాంలోనే వెలిగొండ ప్రాజెక్ట్ పనులు 80 శాతాని కిపైగా పూర్తి చేశారు. 2019లో మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే ప్రాజెక్ట్ పూర్తయి ఉండేది. కానీ గత ప్రభుత్వ మొండివైఖరి కారణంగా ప్రాజెక్ట్ పనుల్లో ఒక్క అడుగు పురో గతి కూడా జరగలేదు.

### ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే జాతికి అంకితం

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను అటకెక్కించింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. ఐదేళ్ల పాలనలో 5 శాతం పనులు చేసి మమ అనిపించింది. అంతేకాకుండా ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకుండానే జగన్‌రెడ్డి జాతికి అంకితం చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఐదేళ్ల కాలంలో వెలిగొండ నిర్వాసితుల పునరావాసానికి రూపాయి కూడా కేటాయించక పోవడం, పనులు పూర్తి చేయకుండా ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయడం ఏంటని ప్రజలు విస్తుపోయారు. వైసీపీ హయాంలో కేవలం రూ.170 కోట్లు మాత్రమే వెలిగొండ ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేస్తే.. అందులో రూ.50 కోట్ల బిల్లులను జగన్ తన బంధువులైన కడప జిల్లాకు చెందిన కాంట్రాక్టర్లకు చెల్లించారు. చంద్రబాబు హయాంలో 80 శాతం పనులు చేస్తే..వైసీపీ హయాంలో కేవ లం 5 శాతం పనులే చేసి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. అలాగే ఆర్‌ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసితులకు రూ.880 కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇలా ఒక్క వెలిగొండ ప్రాజెక్ట్‌నే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల నిర్మా ణాలను వైసీపీ ప్రభుత్వం నీరుగార్చింది. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం వేల కోట్ల పెరిగి..ఆ భారమంతా నేడు ప్రజలపై పడింది.

### నల్లమల సాగర్ నిర్మాణం కీలకం

ప్రకాశం జిల్లాలోని నల్లమల పర్వత శ్రేణులకు సమాంతరంగా, వెలుపల ఉన్న కొండలను వెలుగొండలు అని పిలుస్తారు. ఈ వెలుగొండ కొండల శ్రేణిలోని సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద కొండల మధ్య ఖాళీలను కలుపుతూ గోడల తరహాలో ఆనకట్ట లు కట్టడంతో 43.50 టీఎంసీల సామర్థ్యంతో సహజమైన నల్లమల సాగర్ రిజర్వాయర్ ఏర్పాటైంది. ఈ రిజర్వాయర్‌లో 10.35 టీఎంసీలు డెడ్ స్టోరేజీ కాగా.. 38.57 టీఎంసీలను పంటల సాగుకు, 1.57 టీఎంసీలను తాగునీటి కోసం వినియోగిస్తారు. 3.37 టీఎంసీల నీటిని ఆవిరి రూపంలో నష్టపోతామని అంచనా. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నల్లమలసాగర్ జలాశయంలో నీళ్లు నింపేందుకు వీలుగా వెలిగొండ టన్నెళ్ల నుంచి నీళ్లు తీసుకువెళ్లే కాలువల్లో అవసరమైన పనులు చేసేందుకు రూ.106.39 కోట్లతో పాలనామోదం ఇచ్చారు. ఈ మేరకు జలవనరుల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్యాకేజీ 2, 4లలో మిగిలిన పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు ఇచ్చారు. ఇందులో భాగంగా ఫీడర్ కాలువ, తీగలేరు కాలువల్లో మిగిలిపోయిన ప్రధాన పనులు 2022-23 ధరలతోనే చేపట్టేందుకు మేఘా కంపెనీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. రూ.53.44 కోట్ల విలువైన పనులు వారికి అప్పగించారు. మరో రూ.29.38 కోట్ల విలువైన పనులు ఎస్సీఎల్ కంపెనీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

### వచ్చే ఏడాది జూన్ నాటికి ఆయకట్టు రైతులకు నీరు

వెలిగొండ రిజర్వాయర్ నుంచి 2026 జూన్ నాటికి ఆయకట్టు రైతులకు సాగు నీరందించే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. వెలిగొండ పూర్తవ్వాలంటే ఇంకా రూ.4 వేల కోట్లు కావాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో వేగం పెరిగింది. టన్నెల్‌లో ఉన్న టీబీఎం యంత్రం తొలగించడానికి కోర్టు కేసు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో బైపాస్ టన్నెల్ నిర్మాణం సాధ్యాసాధ్యాలపై అధి కారులు చర్చించారు. హెడ్ రెగ్యులేటర్, టన్నెల్, ఫీడర్ కాలువలు, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నారు.

**- ప్రవీణ్ బోయ, అనలిస్ట్**

# ఉర్సా కంపెనీపై సాక్షి తప్పుడు రాతలు

- మేము ఏమి చేసినా చట్టబద్ధంగా చేశాం
- నిబంధనల మేరకే భూముల కేటాయింపు
- విశాఖ సెజ్‌లో ఎకరా రూ.కోటి..
- కాపులుప్పలపాడులో రూ.50 లక్షలకు..
- రూపాయికి కేటాయించామని విషప్రచారమా?
- అబద్ధాలుగా తేలితే ముక్కు నేలకు రాయాలి
- చంద్రబాబు ఫొటోకు పాలాభిషేకం చేయాలి
- పౌరుషం ఉంటే సవాల్‌ను స్వీకరించాలి
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): ఉర్సాకు భూ కేటాయింపులపై సాక్షిలో రాతలు అబద్ధాల ని తేలితే వారి ముక్కు నేలకు రాయాలని.. సాక్షి ఆఫీసులో చంద్రబాబు ఫొటో పెట్టుకు ని పాలాభిషేకం చేసి దండం పెట్టాలని మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరుషం ఉంటే తమ ఛాలెంజ్‌ను స్వీకరించాలన్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పినా వారిలో మార్పు లేదు.. సహేతికమైన విమర్శలు ఉంటే ఒప్పుకుంటాం.. కానీ అబద్ధాలు కాదని హితవుపలికారు. వైసీపీ నేతలు అసెంబ్లీకు రావ డానికి దమ్ములేక నీచ పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆ నీలి పత్రికను మూయించడం పెద్ద సమస్య కాదని..మేము ప్రజాస్వామ్యబద్ధంగా వెళుతు న్నాం.. ప్రజా సంక్షేమం అభివృద్ధే మా లక్ష్యం. బ్లూ మీడియా పగలును రాత్రి.. రాత్రిని పగలును చేసే ప్రయత్నం చేస్తుంది..టీడీపీని ద్వేషించడం, దూషించడం తప్ప మరొకటి దానికి తెలియదు. అభివృద్ధి వినాశకులు ఎవరో.. అభివృద్ధి కాముకులు ఎవరో ప్రజలే గమనించాలని కోరారు. ఏపీలో ఐటీని డెవలప్ చేయడానికి విశాఖలో సెజ్ ఏర్పాటు చేసి అక్కడికి అన్ని కంపెనీలను ఆహ్వానించడం జరిగింది.

జగన్‌రెడ్డికి పరిపాలన, డెవలప్‌మెంట్ అంటే ఏంటో తెలియదు కాబట్టి ఇది విచిత్రంగా ఉంటుంది. రూ.70 వేల కోట్లు పెట్టుబడితో డేటా సెంటర్‌ను పెడతామన్న అదాని, లులూ గ్రూప్‌లను తరిమేసి నేడు పెట్టుబడులపై అబద్ధాలు ప్రచారం చేయడానికి సిగ్గనిపించడం లేదా? ఉర్సాకు భూ కేటాయింపులపై 99 పైసలకే ఇచ్చారంటూ తప్పుడు రాతలు రాస్తున్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తున్న మీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఇండస్ట్రీ పాలసీలో కొన్ని కంపెనీలకు రాయితీలు ఇవాల్సి ఉంటుంది. భారతదేశంలో నేడు చిప్ మేకింగ్ లేదు. మోదీ గవర్నమెంట్ వచ్చాక దాదాపు రూ.లక్షా 50 వేల కోట్లతో సెమీ కండెక్టర్ ఇండస్ట్రీ పెట్టేందుకు కంపెనీలకు ఏమి కావాలంటే వాటిని ఆ ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయి. అవసరమైతే భారత్ నుండి చిప్స్ ఎక్స్‌పోర్ట్ చేసేందకు మోదీ పనిచేస్తున్నారు. అదే కోవ లో ఏపీకి కంపెనీలను తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధికి కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తుంటే ఓర్వలేక విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు.

### ఉర్సా కంపెనీపై తప్పుడు ప్రచారం

జగన్‌రెడ్డి ఐదేళ్లలో సాధించలేని విజయాలు, తీసుకురాలేనన్ని పెట్టుబ డులను కూటమి ప్రభుత్వం తీసుకురావడం చూసి ఓర్వలేని జగన్‌రెడ్డి ముఠా విదేశీ పెట్టుబడులను తరిమేయడమే పనిగా పెట్టుకుంది. మాతృ భూమిపై అభిమానంతో, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దే శంతో విశాఖలో ఏఐ, ఐటీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు కొచ్చిన ఉర్సా క్లస్టర్స్ కంపెనీపై జగన్‌రెడ్డి అండ్ కో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రపంచస్థాయి డేటా సెంటర్, ఏఐ అభివృద్ధి ద్వారా ఏపీలో ఉన్నత ప్రమా ణాల ఉద్యోగాలు సృష్టించి రాష్ట్ర ఆర్థికస్థితిని అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో ఉర్సా క్లస్టర్స్ ముందు కొచ్చింది. దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలు పెట్టుబడు లు పెట్టమని ఆహ్వానించినా కాదని తెలుగుయువతకు ఉద్యోగాలు కల్పించా లనే సదుద్దేశంతో తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉర్సా సంస్థ ముందుకొచ్చింది. ప్రస్తుతం ఏపీలో అమలవుతున్న పీ4 పాలసీకి ఆకర్షితులై రూ.5,728 కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్‌ను పెట్టేందుకు ఉర్సా సంస్థ సిద్ధమైంది. ఏప్రిల్ 15న ఉర్సా క్లస్టర్స్‌కు భూ కేటాయింపులపై కొన్ని నిబంధనలతో క్యాబినెట్ ఆమోదం తెలిపిందనే విషయం తెలిసి కూడా జగన్ ముఠా విషం చిమ్ముతుంది. మధురవాడ ఐటీ హిల్స్‌లో ఎకరం రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలు, కాపులుప్పాడులో ఎకరం రూ.50 లక్షల చొప్పున 56.5 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిన మాట వాస్తవం. ప్రభుత్వం నిర్ధేశించిన సమయానికల్లా కంపెనీ కార్యక లాపాలు మొదలుపెట్టి ఒప్పందం చేసుకున్న ఉద్యోగ కల్పన జరిగిన తర్వాతే సేల్ డీడ్ జరుగుతుంది. లేదంటే భూమిని వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టంగా తెలియ జేసింది. ఇవేమి తెలియకుండా ఎకరం రూ.99 పైసలకే కేటాయించినట్లు అబద్ధపు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. అసలు రూ.99 పైసలకే ఇచ్చినట్లు ఆధారం ఏంటి? మీరు చేస్తున్న అబద్ధపు మాటలు నిజమే అయితే రుజువు చేయాలని సవాల్ విసిరారు.

### ఉర్సా సంస్థ పూర్వాపరాలు తెలుసా?

ఉర్సా కంపెనీని ఊరు పేరు లేని కంపెనీ అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అసలు ఉర్సా సంస్థ నెట్ వర్త్ ఏంటో తెలుసా? ఆ కంపెనీ పూర్వాపరాలు ఏంటో తెలుసా జగన్‌రెడ్డి. ఉర్సా నెట్ వర్త్ వచ్చే 2.5 బిలియన్ డాలర్లు. ఈ సంస్థ ప్రమోటర్ల నెట్‌వర్తే రూ.3,700 కోట్లు. ఏ మాత్రం అవగాహన, అర్థం లేని మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. అమెరికాలో రిజిస్టర్ అయిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్. భారతదేశ నిబంధనల ప్రకారం ఇక్కడ పెట్టుబడులు పెట్టాలం టే ఇక్కడ రిజిస్టర్ అయ్యి ఉండాలనే చెప్పడంతో హైదరాబాద్ నుంచి టెంపరరీ అడ్రెస్‌తో రిజిస్టర్ అయింది. రిజిస్టర్ చేసిన చిరునామా కూడా ఉర్సా సీఈవో కౌశిక్ తండ్రి ఉంటు న్న ప్రదేశం. లాజిస్టిక్స్ ఇన్ఫ్లుయెన్స్ కోసం అక్కడ తాత్కాలిక కార్యాలయం పెట్టడం జరి గిందని ప్రమోటర్ జై తాళ్లూరి వివరించారు. ఆర్బీఐ అప్రూవ్ చేసిన ఎఫ్‌డీఐ పాలసీతో ఉర్సా సంస్థ ఏపీకి వస్తుంది. టెక్నాలజీ బెస్ట్ ఎంటర్‌ప్రైజెస్‌లను నిర్వహించడంలో దశా బ్దాల అనుభవం ఉన్న సతీష్ అబ్బూరి, జై తాళ్లూరి, ఎరిక్ వార్నర్, కౌశిక్ పెందుర్తిలపై వైసీపీ నిందలు వేస్తుంది. 2023 ఏప్రిల్ 11న మధురవాడ ఐటీ హిల్స్‌లో ఎకరం రూ.కోటి చొప్పున 6.29 ఎకరాలను వైజాగ్ టెక్ పార్క్ జగన్‌రెడ్డి కేటాయించిన మాట వాస్తవమా కాదా? అప్పుడు సక్రమం అయింది..ఇప్పుడు అక్రమం అయిందా? అని ప్రశ్నించారు.

### ఎకరా రూపాయికే కేటాయించింది వాస్తవం కాదా?

గతంలో విశాఖలో ఎకరం ఒక్క రూపాయికే బ్రాండిక్స్ సంస్థకు జగన్‌రెడ్డి కేటా యించిన మాట వాస్తవం కాదా? మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణకు సంబంధించిన ఎన్‌సీసీ కంపెనీకి రూ.1500 కోట్లు విలువైన 97.30 ఎకరాలు భూమిని రూ.187 కోట్లకే దారాదత్తం చేయలేదా? విశ్వేశ్వర్‌రెడ్డికి సంబంధించిన ఇండోసోల్‌కు 8500 ఎకరాలు కేటాయించలేదా? ఇండోసోల్ స్థాపించిన ఐదు నెలలకే ఎలా ఇచ్చావు? నీ కుటుంబంపై చిత్రం తీసిన యాత్ర డైరెక్టర్ మహీ వి.రాఘవకు హార్సీ హిల్స్‌లో రెండు ఎకరాలు ఉచితంగా ఎందుకు ఇచ్చావు? నీ పార్టీ జిల్లా కార్యాలయాల కోసం రూ. 433.84 కోట్లు విలువైన 43.6 ఎకరాల ప్రభుత్వ భూమిని కేవలం నెలకు రూ.1,000 లీజుతో కొట్టేయాలని చూసిన మాట వాస్తవం కాదా? ఇలా చెప్పుకుంటూ పోతే రాడిసన్, లేపాక్షి నాలెడ్జ్ హబ్, షిర్డీసాయి, మాజీ మంత్రి బొత్స బయో ఫ్యూయెల్స్‌కు కోట్లు విలువ చేసే భూమిని అత్యంత తక్కువ ధరకు ఎందుకు ఇచ్చావు? ఇన్ని రకాలుగా అక్రమ కేటా యింపులు జరిపిన నువ్వా భూ కేటాయింపులపై మాట్లాడేది? అని ప్రశ్నించారు.

### జగన్‌రెడ్డిలా షెల్ కంపెనీలు మరెవ్వరికీ సాధ్యం కాదు

ఏఐ రంగంలో విశేషమైన అనుభవం ఉండి అంతర్జాతీయంగా గుర్తింపు ఉండి ఆర్థిక సామర్థ్యమున్న వ్యక్తులతో ఏర్పాటు చేసిన కంపెనీపై తప్పుడు ప్రచారం చేస్తావా? జగన్‌రెడ్డిలా షెల్ కంపెనీలు పెట్టటం, వాటి ద్వారా ప్రభుత్వ భూములను, ఖజానాను కొల్లగొట్టడం మరెవ్వరికీ సాధ్యం కాదు. కష్టపడి పైకొచ్చి పదిమందికి ఉపాధి కల్పించా లనే సదుద్దేశంతో వచ్చే కంపెనీలను జగన్‌రెడ్డి తరిమేయాలనే కుట్రను పన్నాడు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా ఉన్న పరిశ్రమలను తరిమేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక పారి శ్రామికవేత్తలపై విషం చిమ్ముతున్నారు. ఇకనైనా రోత రాతలు రాయించడం మానుకో వాలని హితవుపలికారు. లేదంటే ఇప్పటికే పాతాళానికి తొక్కిన ప్రజలు ఈసారి అధః పాతాళానికి తొక్కుతారని వ్యాఖ్యానించారు.

# ఏలూరు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- వేసవిలో తాగునీటి ఎద్దడిపై దృష్టి సారించాలి
- సంక్షేమ పథకాల అమలులో శ్రద్ధ తీసుకోవాలి
- గృహ నిర్మాణ, సమాచార మంత్రి పార్థసారథి





చాట్రాయి (చైతన్యరథం): అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి ఏలూరు జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్లాలని, ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. చాట్రాయి మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మంత్రి పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న స్త్రీ నిధి రుణాలు, డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు సక్రమంగా అందేలా చూడాలని, మహిళలు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించేలా అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ పూర్తి వివరా లపై మంత్రి అధికారులను ఆరా తీశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథ కాల అమలు తీరును అధికారులు మంత్రికి తెలియజేశారు. వేసవిలో పశువుల తాగు నీటికి గతంలో కట్టిన మంచినీటి తొట్టెలు వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పారిశుధ్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖాధికారులతో సమీక్షిస్తూ చేపడుతున్న పనులపై ఆరా తీశారు. బోర్‌వెల్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతీ పంచాయతీలో మెటీరియల్ ఉంచడమే కాకుండా పూర్తిస్థాయిలో రికార్డులు నిర్వహించాలన్నారు. పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని, కాలు వలు కట్టేసి లోగా మంచినీటి చెరువులు నింపుకోవాలన్నారు. స్మశాన వాటిక నిర్మాణా లపై దృష్టి సారించాలన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ, పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎంపవర్‌మెంట్ శాఖల ప్రగతి నివేదికలపై సమీక్షించి వాటి అమలుపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లలో బాలబాలికలకు బాలామృతం పౌష్టికాహారం సక్ర మంగా అందేలా చూడాలని శిశు సంక్షేమాధికారిని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో రూ.1300 కోట్లతో పనులు

- లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగుకు చర్యలు
- రూ.1000 కోట్లతో రహదారుల అభివృద్ధి
- 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి వసతి
- 1100 అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం
- ఆరు ఐటీడీఏల్లో రూ.6 కోట్లతో గిరిజన బజార్‌లు
- ప్రతి గిరిజన అసెంబ్లీలో ఒక కంటైనర్ ఆసుపత్రి
- మహిళా శిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చా క ఇప్పటివరకూ గిరిజన ప్రాంతాల్లో రూ.1300 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందని తెలి పారు. ఇప్పటికే పార్లమెంట్ భవనంలోనూ, రాష్ట్ర అసెంబ్లీ భవనంలోనూ అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం జరిగిందని అన్నారు. గిరి జన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు రూ.1000 కోట్లతో మారు మూల ప్రాంతాలన్నింటికీ మెరుగైన రహదారులను అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొ న్నారు. అదేవిధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు రూ.156 కోట్లతో పలు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు, సాగునీరు, రహదారు లు, విద్య, వైద్య సౌకర్యాలపై అధిక దృష్టి సారించడం జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం సకాలంలో యూసీలను కేంద్రానికి పంపకపోడవంతో కేంద్రం నుంచి నిధులు మంజూరుకాక ఆయా పనులన్నీ పెండింగ్‌లో ఉండేవని, కూటమి ప్రభుత్వం కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకోగలుగుతు న్నామని తెలిపారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అరకు, పాడేరులకు రూ. 550 కోట్ల కేంద్ర నిధులను మంజూరు చేయించడంతో ఆ నిధులతో ఆ నియోజకవర్గా ల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు కృషి జరుగుతుందన్నారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే లక్ష్యంలో భాగంగా ఆరు ఐటీడీఏల పరిధిలో ఆరు ఒక్కొక్కటి కోటి వ్యయంతో సంచార గిరి బజార్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్యసేవలకు ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు. 65 రకాల మదులతో కూడిన ఈ కంటెయినర్ ఆసుపత్రుల ద్వారా ఆసుపత్రులు అందుబాటులో లేని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని స్పష్టం చేశారు.

### మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, గత 10 నెలల్లో 1100 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో రూ.53 కోట్లతో పౌష్టికాహారం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుం టున్నట్టు చెప్పారు. నాణ్యమైన కోడిగుడ్లు, చిక్కీలు, పాలు అందించేందుకు చర్యలు చేపట్టి నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్ వాడీలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 9,246 మరుగుదొడ్లు, 11,403 తాగునీటి సౌకర్యాల నిర్మాణాల కోసం రూ.52.68 కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు. 422 అంగన్‌వాడీ కార్యకర్తలు, 1130 అంగన్‌వాడీ ఆయాల పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. అంతేగాక గిరిజన గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణుల వసతిగృహాలను కూడా అందుబాటు లోకి తెస్తున్నట్టు తెలిపారు. రూ.10.5 కోట్లతో 35 బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రు లను పున:ప్రారంభించడం జరిగిందన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26 వన్‌స్టాప్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

## దేవాలయానికి దారి మూసేశారు..

# సత్యసాయి జిల్లాలో వైసీపీ నాయకుల నిర్వాకం

**అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు - ప్రజావినతుల కార్యక్రమంలో జిల్లా వాసి వినతి - అర్జీలు స్వీకరించిన రావి, నూకసాని, పీవీజీ కుమార్**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కొప్పుల వెలమ కార్పొ రేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ అర్జీలు స్వీకరించారు. శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి దేవాలయానికి ఉన్న దారిని వైసీపీ నాయకులు మూసివేయడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారని శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఛత్రం గ్రామానికి చెందిన తిమ్మప్ప ఫిర్యాదు చేశారు. దేవాదాయ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని.. అధికారులు స్పందించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

వైసీపీ వ్యక్తితో అధికారులు కుమ్మక్కై తన అన్న తనకు రాసి ఇచ్చిన ఎకరం పొలం లో 8 సెంట్లను తగ్గించారని కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం శెరిదగ్గుమిల్లి గ్రామానికి చెందిన పల్లెం పద్మజ ఫిర్యాదు చేశారు. తగ్గించిన పొలంలో వైసీపీ వ్యక్తి పల్లెం వెంకన్న వాస్ రూమ్స్ కడుతున్నాడని ..ప్రశ్నిస్తే మహిళనని కూడా చూడకుండా అధికారులు తనపై దుర్భాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై చర్యలు తీసుకుని తన పొలం ఎకరా మొత్తం ఉండేలా చూడాలని కోరింది.

తన భార్య ఆరోగ్యం బాగాలేక ఇంటిని పేతురు అనే వ్యక్తికి అమ్మితే పక్కన ఉన్న స్థలానికి కూడా కాగితాలు పుట్టించి స్థలంలోకి రానివ్వకుండా బెదిస్తున్నాడని కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రాజు ఫిర్యాదు చేశాడు.

గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణంతో పాటు శ్మశాన వాటికలో పెరిగిన చిల్ల చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం ఎస్.కొత్తపల్లె గ్రామానికి చెందిన చిన్న వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.

తన కుమార్తె పుట్టినప్పటి నుంచి అంగవైకల్యంతో బాధపడుతుందని.. దయ చేసి తన కూతురుకు పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని నంద్యాల జిల్లా సునిపెంటకు చెందిన సయ్యద్ వాజీద్ బాషా విజ్ఞప్తి చేశారు.

తమ గ్రామంలో తాగునీటి సమస్య రోడ్ల సమస్య ఉందని.. వెంటనే వాటిని పరిష్కరించాలని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం ప్రెగళ్లపాడు గ్రామానికి చెందిన మూడ మంచు కొండగురవయ్య వినతిపత్రం ఇచ్చారు.

గత 40 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమిని మరొకరు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రకాశం జిల్లా పామూ రు మండలం దాదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అబ్బూరి శేషయ్య అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.

రామగిరిలో ఉన్న తమ భూములను తన తాత బోయ నరసింహులు అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారని.. ఇప్పుడు ఆయన కుమారుడు ఆ పొలాన్ని చేసుకుంటూ ఆరు సంవ త్సరాలుగా పొలాన్ని ఖాళీ చేయమంటే చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని అనం తపురం జిల్లా పామిడికి చెందిన సర్దార్ బాషా ఫిర్యాదు చేశాడు.





# పారిశ్రామికాభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ అవసరం

**ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు ఆమోదించండి - పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ - రైల్వేమంత్రిని రైల్వేలైన్ల అభివృద్ధిపై చర్చ**

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై- బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవస రమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అంద జేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వేస్టేషన్ నుంచి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వేలైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వేస్టేషన్ నుంచి ఓబులవారిపల్లె-కృష్ణపట్నం సెక్షన్ నుంచి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కు లతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకు



పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయ ని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ.55,000 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికవృద్ధికి అత్యంత అవస రమ న్నారు. ఎన్ఐసీడీఐటీ ఫ్రేమ్‌వర్క్ కింద మూడు పారిశ్రామిక కారిడార్లలో మూడు నోడ్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వివ రించారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద కొప్పర్తి నోడ్‌లను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. 73వ నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశంతో పాటు డీపీఐఐటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అవస రమైన పారిశ్రామిక నోడ్‌లకు రైలు కనెక్టివిటీని అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లకు ప్రతిపాదిత రైల్వే సైడింగ్/లైన్ల అభివృద్ధిని చేపట్టడానికి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరగా ఆమోదించేలా చూడాలని కోరారు. ఈ నోడ్‌లకు రైలు కనెక్టివిటీని మెరుగు పరచడం వల్ల లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, ఓడరేవులకు వస్తువులను తరలిం చేందుకు వీలుంటుందని వివరించారు.

# వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఇబ్బంది రావొద్దు



- అద్దంకి నియోజకవర్గ ఎత్తిపోతల పథకాలను సకాలంలో పూర్తి చేయాలి
- నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): రాబోయే వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు... నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ), జలవనరుల శాఖ అధికారులు, రైతులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పరిస్థితిని అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించి రైతులు నుంచి పలు సలహాలు, సూచనలను మంత్రి గొట్టిపాటి స్వీకరించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని... కాలువల మరమతులు, పూడికతీత పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా తిమ్మాయిపాలెం, కామేపల్లి, తంగేడుమిల్లి, కోటావారిపాలెం, కొణిదిన, గుంటుపల్లి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మణికేశ్వరం, కొంగపాడు ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటుకు కావాల్సిన కార్యచరణ వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా ఆగిపోయిన ఉప్పలపాడు, తమ్మాపురం ఎత్తిపోతల పథకాలను కూడా వెంటనే పూర్తి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను కోరారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలకు సంబంధించి... ఎటువంటి నిధుల కొరతా లేకుండా చూసి.., సకాలంలో పనులు పూర్తయ్యేలా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. కార్యక్రమంలో ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఇంజనీర్ ఎస్.కే. సిరాజ్ అహ్మద్ తో పాటు పలువురు రైతులు, ఐడీసీ, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రుల అభ్యున్నతే ఏపీ ఎన్నార్టీ ధ్యేయం

- సీఎం ఆలోచనలకు అనుగుణంగా కార్యాచరణ
- గల్ఫ్ దేశాల్లో తెలుగు వారికి అండగా నిలబడాలి
- కౌన్సిల్ మీటింగ్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



తాడేపల్లి(చైతన్యరథం): ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ 14 ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ అధ్యక్షుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాడేపల్లి ఏపీ ఎన్నార్టీ కార్యాలయంలో జరిగింది. ప్రధానంగా పరిపాలనా పరమైన అంశాలు, పద్దుల నిర్వహణ, ట్రస్ట్ వ్యవహారాలు, విధానపరమైన నిర్ణయాలు, గత రెండేళ్లుగా ఎన్నార్టీ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చ జరిగింది. అమరావతిలో నిర్మించతలపెట్టిన ఐకానిక్ ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్షించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ఉండాలని, ప్రధానంగా ఎన్నారైల అభ్యున్నతి కోసం కృషి చేయాలని నిర్ణయించారు. ఏపీ ఎన్నార్టీ సభ్యత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రవాసాంధ్రులలో చైతన్యం తీసుకురావాల ని, ఎన్నార్టీని విదేశాల్లో ఉన్న ప్రతీ తెలుగుపౌరుడికి చేరువచేయాలని, సంస్థ నిష్పక్ష పాతంగా సేవలు అందించే దిశగా ఓ ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్లాలని నిర్ణ యించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగువారికి అండగా నిలబ డటమే కాకుండా రాష్ట్రంలో ఉన్న వారి కుటుంబాలకు సైతం ధైర్యం కల్పించే దిశగా సంస్థ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్నార్టీ సీఈవో హేమలత, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు వేమూరి రవికుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం



- వైద్యుల కొరతను త్వరలోనే పరిష్కరిస్తాం
- నర్సింగ్ కళాశాలకు నిధులు సమకూరుస్తాం
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఆసుపత్రిలో క్లినికల్ లెక్చర్ గ్యాలరీ ప్రారంభం
- ఉద్యానవనం, నైటింగేల్ విగ్రహావిష్కరణ



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీరప్రాంతంలో ప్రముఖ వైద్యకేంద్రంగా తీర్చిదిద్దుతామని గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగ ళవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో ఏర్పాటు చేసిన క్లినికల్ లెక్చర్ గ్యాలరీని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఆసు పత్రి ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగి తలపురెడ్డి శ్రీనివాసరెడ్డి మనవరాలి జన్మదినం సందర్భంగా రోగులకు బల్లలు, స్ట్రెచర్ ట్రాలీలు, మెడిసిన్ ట్రాలీలు మంత్రి చేతులమీదుగా ఆసుపత్రికి అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహావిష్కరణ, ఉద్యానవనాన్ని ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుప త్రి శానిటరీ వర్కర్ రవితేజ ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంత్రి చేతులమీ దుగా బల్లలు ఆసుపత్రికి అందజేశారు. నైటింగేల్ విగ్రహం, రోగులకు బల్లలు, ట్రాలీ లు అందజేసిన దాత శ్రీనివాసులురెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లా డుతూ వైద్యం అంటేనే సేవ అని ఫ్లోరెన్స్ నైటింగేల్ తన జీవితాన్ని వైద్యసేవలకు అంకితం చేశారని, అనేకమందికి సేవలు చేసి స్ఫూర్తినిచ్చిన మానవతామూర్తి అని కొనియాడారు. జిల్లా ఆసుపత్రికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని బ్రిటిష్ కాలం నుంచి మంచి పేరుందని తెలిపారు. ఇందులో నర్సింగ్ కళాశాల కూడా ఉందని.. 200 మంది దాకా నర్సింగ్ విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నర్సింగ్ కళాశాలకు నిధులు సమకూర్చి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఇందుకు ఆరోగ్య శాఖ కార్యదర్శితో మాట్లాడానని..త్వరలో సమావేశం నిర్వహించి పురోగతి సాధిస్తామన్నారు. ఈ జిల్లా ఆస్పత్రి..మెడికల్ కళా శాలకు అనుబంధంగా ఉందన్నారు. మరిన్ని నిధులు సమకూర్చి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీర ప్రాంతంలో ప్రముఖ వైద్యకేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం క్యాజువాలిటీలో కొందరు డాక్టర్ల కొరత ఉందని ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డి.ఆశాలత, నర్సింగ్ సూప రింటెండెంట్ ఆశా సజన, ఆర్ఎంవో నిరంజన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్పోరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పలువురు నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలి : అచ్చెన్నాయుడు

- రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా నూతన పరిశోధనలు చేయాలి
- శాస్త్రవేత్తలు ఆ విధంగా కృషి చేస్తే మంచి ఫలితాలు సాధిస్తాం



టెక్కలి (చైతన్యరథం): రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ అనుబంధ పంటల సాగులో రైతులకు భరోసా కల్పిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న వజ్రోత్సవాల కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా తొలి రోజు కార్యక్రమాన్ని పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రాథమిక రంగాలైన వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక మత్స్య వంటి తదితర రంగాలను కూడా రైతులు అందిపుచ్చుకోవాలని, తద్వారా రైతులకు అధిక లబ్ది చేకూరుతుందని అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాలు రైతులకు చేరాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడిని సాధించ వచ్చు అని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు తెలుసుకోవాలని, వ్యవసాయ యాప్ ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి పేర్కొన్నారు.

# యువత ఉద్యోగావకాశాలు దక్కించుకునే నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



విశాఖపట్నం (చైతన్యరథం): యువత ఉద్యోగావకాశాలు దక్కించుకునే దిశగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎంపీ, గీతం డీమ్డ్ వర్సిటీ అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ సూచించారు. నైపుణ్యాలు లేకపోతే చేతిలో డిగ్రీ పట్టా ఉన్నా ఆశించిన స్థాయిలో ఉద్యోగాలు సాధించడం కష్టతరంగా మారుతుందన్నారు. గీతంలో ప్రముఖ సంస్థ అమరరాజా గ్రూప్ మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించినవారికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. అమరరాజా గ్రూప్ నియామక విభాగం సీనియర్ అధికారి కల్యాణ్ మాట్లాడుతూ ఈ మేళాకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పేర్లు నమోదు చేసుకున్న సుమారు మూడు వేలమందిలో మొత్తం 1172 మందిని ఎంపిక చేశామన్నారు.

# మహిళల అభ్యున్నతే ధ్యేయం




మహిళల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు(ఎన్ఈఆర్) అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ మహిళల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిల దొక్కుకునేలా ప్రభుత్వం చేయూత నిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఇంటి వద్దనే ఉంటూ ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. రైతు సేవా కేంద్రం సమీపంలో నిర్మించిన పశువుల నీటి తొట్టెను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుమారావు రవికుమార్, పైల విష్ణుమూర్తి, వజ్జపర్తి రఘురాం, మజ్జి కన్నంనాయుడు, కూర్మారావు, ఈశ్వరరావు, సురేష్,న్యూఎంపీడీవో జి.రామకృష్ణ, తహసీల్దారు ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబానికి సాయపడాలి**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది.. కుటుంబానికి సాయపడాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. ఈశ్వరరావు, కూటమి నేతలు లంక శ్యామలరావు, డీజీఎం ఆనందరావు, పిన్నింటి భానోజీనాయుడు, దన్నాన మహేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కమిటీ



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తెలిపారు. విశాఖపట్నంలో మంగళవారం అసెంబ్లీ పిటిషన్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఆ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు మీడియాతో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని రఘురామరాజు అన్నారు. ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదని చెప్పారు. ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపైన తమ కమిటీలో చర్చించి, సంబంధిత అధికారులకు లేఖలు పంపిస్తామని తెలిపారు. చర్యలకు రిఫర్ చేస్తామని... కానీ నేరుగా చర్యలు తీసుకునే అధికారం కమిటీకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని పిటిషన్లు తమ దృష్టికి వచ్చాయని... అయితే సుమోటోగా కేసులు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కమిటీ ఉందన్నారు. ఈ కమిటీని పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రఘురామరాజు వెల్లడించారు.

# కూటమికే బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవి



విజయనగరం (చైతన్యరథం): జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు కూటమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. నాలుగేళ్ల క్రితం వైసీపీ దక్కించుకున్న బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవిని ఇప్పుడు అధికార కూటమి దక్కించుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీపై ఎలాగైనా తమ జెండా ఎగురవేయాలని కూటమి చేసిన ప్రయత్నం సక్సెస్ ఫుల్‌గా నెరవేరింది. అవిశ్వాసానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్‌ను సొంతం చేసుకునేందుకు కూటమి దృష్టి సారించింది. బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్‌కు వ్యతిరేకంగా 20 మంది ఓటేస్తే వైసీపీ చైర్మన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. అనంతరం 16 మంది చేతులెత్తి కొత్త చైర్మన్ ను ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుంది. బొబ్బిలి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 31 వార్డులుండగా, వాటిలో పది వార్డులను టీడీపీ, 20 వైసీపీ, ఒక వార్డు ఇండిపెండెంట్ కైవసం చేసుకున్నారు. అయితే ఆ తరువాత ఒక వైసీపీ సభ్యుడు రాజీనామా చేయడంతో బొబ్బిలిలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఇండిపెండెంట్ తోపాటు మరో 9 మంది వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో టీడీపీ బలం 20కి చేరింది. ఎమ్మెల్యే బేబీనాయన ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఓటు హక్కు ఉండటంతో అవిశ్వాసం తీర్మానం నెగ్గటానికి ఎలాంటి ఢోకా లేదు. ఈ అవిశ్వాస తీర్మానంకు వైసీపీకి చెందిన మిగిలిన పది మంది కౌన్సిలర్లు కూడా హాజరయ్యారు. ఇక మునిసిపల్ సమావేశం ప్రారంభమైన తరువాత అవిశ్వాస తీర్మానం ప్రారంభించారు ఎన్నికల అధికారులు. అలా పెట్టిన అవిశ్వాసంలో కూటమి సభ్యులు 20 మందితో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యే బేబీనాయన కూడా అవిశ్వాస తీర్మానంకి అనుకూలంగా ఓటేయడంతో 21 ఓట్లతో అవిశ్వాసం నెగ్గి ప్రస్తుత చైర్మన్ సావు మురళీకృష్ణ తన పదవిని కోల్పోయారు. ఆ తరువాత కొత్తగా ఎన్నుకోబోయే నూతన చైర్మన్ ఎవరు అన్న చర్చ కూడా జోరుగా సాగుతుంది. ఇక బొబ్బిలి మున్సిపాలిటీకి టీడీపీ సభ్యుడిని నూతన చైర్మన్‌గా ఎన్నిక కావడం లాంఛనమే అయ్యింది.

# విశాఖలో మరిన్ని డి-అడిక్షన్ సెంటర్లు



విశాఖపట్నం (చైతన్యరథం): చిన్న వయసులోనే కొంతమంది చిన్నారులు సిగరెట్లు, గంజాయి మత్తు, మద్యానికి బానిసలవుతున్నారు. యువత హాష్ ఆయిల్, మత్తు ఇంజక్షన్లు, డ్రగ్స్ అలవాటుపడుతున్నారు. ఇలాంటి వారిని మత్తుకు దూరంగా ఉంచే ప్రయత్నంలో కొంతమంది తీవ్ర ఆవేశానికి గురవుతున్నారు. అంతర్లీనంగా ఏర్పడిన మానసిక పరిస్థితులతో తమ ప్రాణాలను తామే తీసుకుంటున్నారు. ఇటీవల విశాఖపట్నం పరిధిలోని వేపగుంటలో చోటుచేసుకున్న ఓ ఘటన కలకలం రేపింది. 9వ తరగతి బాలుడు కొన్ని రోజులుగా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డాడు. రోజువారీ కూలీలుగా పనిచేసే ఆ అబ్బాయి తల్లిదండ్రులు ఈ విషయం గుర్తించి మందలించారు. కొన్ని రోజులుగా బయటకు వెళ్లనీయకుండా వెంటపెట్టుకుని ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 23వ తేదీన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బాలుడు తన ప్రాణాలను తానే తీసుకున్నాడు. అదే విధంగా నగరంలో మరో 14 ఏళ్ల బాలుడు స్కూలుకు వెళ్లకుండా తనకంటే పెద్ద వయసు వాళ్లతో తిరుగుతూ మద్యం, గమ్ నిషా, గంజాయికి బానిసయ్యాడు. తల్లిదండ్రులు మందలించి, స్నేహితులతో తిరగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించగా నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి పాల్పడ్డాడు.

**తోటివారి ఒత్తిడితోనే మత్తులోకి:** గంజాయి, హాష్ ఆయిల్ వినియోగించే యువత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో స్టూడెంట్స్? ఉండటంతో భవిష్యత్తు నాశనం అవుతుందని కేసులు నమోదుకు బదులుగా కౌన్సెలింగ్ ఇవ్వడానికి యత్నిస్తున్నట్లు సమాచారం. చాలా సందర్భాల్లో యువకులు వివిధ రూపాల్లో గంజాయిని తాగడానికి తోటివారి ఒత్తిడి కీలక కారణంగా పోలీసుల విచారణలో తేలింది.

**మత్తుకు బానిసైనవారిలో:** విశాఖ కేజీహెచ్, మానసిక వైద్యశాలలో 2 డి-అడిక్షన్ సెంటర్లు ఉన్నాయి. కేజీహెచ్‌లో ప్రతి నెలా 250 నుంచి 300 మంది చికిత్సకు వస్తున్నారు. ఇందులో మైనర్లు సైతం ఉంటున్నారు. మానసిక వైద్యశాలలోని సెంటర్?కి కొత్తగా వచ్చే ఓపీలు 10 వరకు ఉంటుండగా, పాత ఓపీ, మందులు, కౌన్సెలింగ్‌కు వచ్చేవారి సంఖ్య రోజుకు 50 నుంచి 70 మంది వరకూ ఉంటున్నారు.

**చంద్రబాబుకు కలెక్టర్ వినతి:** విశాఖపట్నంలో మత్తుకు బానిసైన వారి సంఖ్య పెరగడంతో డి-అడిక్షన్ సెంటర్ల సంఖ్య పెంచాలని నిర్ణయించారు. 4 సెంటర్లను అదనంగా ఏర్పాటు చేయాలని ఇటీవల కలెక్టర్ల సమీక్షలో సీఎం చంద్రబాబును విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు. కేంద్ర కారాగార సామర్థ్యం 950 మంది ఉండగా, గంజాయి కేసుల్లో వచ్చే ఖైదీలతో 2,000 మందితో జైలు నిండిపోయింది. గంజాయి కేసుల్లో వస్తున్న ఖైదీల్లోనూ యువత ఎక్కువగా ఉన్నట్లు హోంమంత్రి అనిత ఇటీవల వెల్లడించారు. కేంద్ర కారాగారం ఆధునీకరణ నేపథ్యంలో ఇక్కడ ఒక డి-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. చిన్న వయసులో మత్తుకు అలవాటు పడితే వెంటనే తల్లిదండ్రులు గుర్తించి కౌన్సెలింగ్‌కి తీసుకెళ్లాలని, ఒంటరిగా వదిలిపెట్టకూడదని మానసిక వైద్యులు అంటున్నారు. వెంటనే డి-అడిక్షన్ కేంద్రానికి తీసుకురావలని సూచిస్తున్నారు.

## విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న విద్యా "కిరణా"లు

● పేద విద్యార్థుల కోసం విద్యా శిక్షణ అభినందనీయం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేద విద్యార్థులను ఆదుకునేందుకు ఉన్నతమైన భావాలు, ఉన్నత స్థాయిలో ఉన్న వారు ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తున్న విన్నర్స్ అకాడమీ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను మంగళవారం ఆయన సందర్శించి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు అందచేశారు. అనంతరం ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న సుమారు 150 మంది పిల్లల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విన్నర్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల కిరణ్ బాబు చేస్తున్న సేవలను అభినందించారు. ఎన్నో కష్టాలు అనుభవించి ప్రస్తుతం ఒక ఉన్నత స్థానంలో ఉన్న బత్తుల కిరణ్కు పేద విద్యార్థులు పడే ఇబ్బందులు తెలుసుకునకే తన సొంత ఖర్చులతో పేద విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నారని తెలిపారు. కాగా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఈ ఏడాది నుంచి నాణ్యమైన యూనిఫామ్... షూ అందజేస్తుందని, వాటికి తమ కూటమి ప్రభుత్వం, మంత్రి లోకేష్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టుగా నామకరణం చేయడం శుభసూచకమన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషమన్నారు. దానిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాజమండ్రిని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్గా మారుస్తున్నామని, 30వేల ఎస్ఎఫ్టీతో టిసిఎస్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడాలి అంటే కష్టపడి చదువుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 30వ తారీకు జరగబోతున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలు అందరూ జాగ్రత్తగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు.

## మోదీ దక్షతకు ఏపీ టూరే నిదర్శనం

●అమరావతి పునర్నిర్మాణానికి తరలిరండి

●పదవులను బాధ్యతగా నిర్వర్తించాలి

●విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి, మర్రెడ్డి, మద్దిరాల..



మాచర్ల (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి మే 2న దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మద్దిరాల మ్యాని కోరారు. మంగళవారం స్థానిక నెహ్రూ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వారి దిశా నిర్దేశం చేశారు. మూడు ముక్కలతో ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పి కూటమికి అధికారాన్ని ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అమరావతి రాజధాని నిర్మాణం జరగబోతుందని వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజధాని పునర్నిర్మాణ కృతవుకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయం చేసుకొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సరిహద్దుల్లో యుద్ధమేఘాలు కమ్ముకున్నా... విపత్కర పరిస్థితులు ఉన్నా రాజధాని అమరావతి పునర్నిర్మాణాల శంకుస్థాపనకు హాజరు కావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రధాన మోదీ కున్న దక్షతకు ఇది నిదర్శనం అన్నారు.

**పదవులను బాధ్యతాయుతంగా వ్యవహరించాలి - ఎమ్మెల్యే జూలకంటి**

తెలుగుదేశం పార్టీలో పదవులు తీసుకున్న వారంతా బాధ్యతగా వ్యవహరించి, కుటుంబ సాధికార సారధులు (కేఎస్ఎస్) నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కేడర్కు దిశానిర్దేశం చేశారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ నామినేటెడ్ పదవులు రావాలన్నా.., ప్రజాప్రతినిధిగా సేవలు అందించాలన్నా.. ప్రతి ఒక్కరూ వార్డులలో కేఎస్ఎస్ నమోదును ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు. కేఎస్ఎస్ నమోదు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకార జీవితాలలో వెలుగులు నింపిన చంద్రబాబు

●మత్స్యకార పరిహారం పెంపు పట్ల బోట్ల ర్యాలీతో ధన్యవాదాలు తెలిపిన కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రతీ ఏటా వేట విరామ సమయంలో మత్స్యకారులకు అందించే వేట నిషేధ పరిహారాన్ని 10 వేల నుంచి 20 వేలకు పెంపు పట్ల కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరానికి చెందిన బోటు యజమానులు, మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉప్పు టేరులో బోటులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక ఏటిమొగ రోడ్డులో ఉన్న బోటు యజమానుల కార్యాలయం వద్ద నుంచి జగన్నాథపురం వంతెన వరకు ఉప్పుటేరు గుండా బోట్లతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు ప్రకటించారు. అనంతరం వనమాడి కొండబాబుపై బోటు యజమానులు, లబ్ధిదారులు, పూల వర్షం కురిపించారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రతి ఒక్కరికి 20 వేల రూపాయలు చొప్పున వారి ఖాతాలలో వేసి వారి జీవితాలలో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 217 జీవోను అడ్డగోలుగా తెచ్చి వారి జీవితాలను అంధకారంగా మార్చిందని దానిని రద్దు చేసి మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయలు మాత్రమే ఖాతాలలో జమ చెయ్యగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 వేల రూపాయలు చొప్పున మత్స్యకార సోదరుల ఖాతాలలో జమ చెయ్యడం జరిగిందని, గత ప్రభుత్వం లబ్ధిదారులు ఇతర లబ్ధిని పొందుతూన్నారనే వంకతో వారికి మత్స్యకార భరోసాను అందకుండా, పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో మోసం చేశారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతీ మత్స్యకార సోదరులకి లబ్ధిని అందజేసిందని, ఒక్క కాకినాడ నగరంలోనే 390 బోట్లు ఉన్నాయని వారిలో నాలుగు వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ప్రతీ ఒక్కరికి మత్స్యకార భరోసాను అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు నేడు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోటు యజమానుల సంఘం అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మల్లాడి రాజు, బలసాడి రంగారావు, నాటి బాబులు, తుమ్మల రమేష్, పినపోతు రాము, పినపోతు జీవ రత్నం, మూగు రాజు, పాలెపు ధర్మారావు, ఏరిపిల్లి రాము, వోలేటి పాండు రంగడు, చోడిపిల్లి సతీష్, సంగాని బుజ్జి, చింతా పేర్రాజు, పట్టా ధనలక్ష్మి, మాదే అంద్రియ్యా, ఆరదాడి శివ, అంగాడి దుర్గారావు, చెక్కా లక్ష్మణ్, లంకే నూకరాజు, కొంపెల్ల రాంబాబు, జంతాడు బుజ్జి, ఆనంద్, మేరుగు రాజన్న, టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, రామలింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు... సమిష్టిగా విజయవంతం చేద్దాం

●ఎమ్మెల్యేలు, అధికారుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్




విజయవాడ (చైతన్యరథం): ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. మే 2న రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం విజయవాడ కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సభా వేదికకు బస్సు సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో తాగునీరు, ఆహారం, తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

## ప్రధాని మోదీ సభకు గుడివాడ నుంచి హాజరుకానున్న 15 వేల మంది

గుడివాడ (చైతన్యరథం): ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని.. మే 2న ప్రధాని మోదీ రాజధాని పనుల్ని పునఃప్రారంభిస్తారని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కూటమి పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... మోదీ సభకు గుడివాడ నుంచి 15 వేల మంది హాజరవుతారన్నారు. టీడీపీ పరిశీలకులు ఎలగాల నూకానమ్మ యాదవ్, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, భాజపా జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబి, ఎంఆర్పీఎస్ నాయకుడు కంచర్ల సుధాకర్, జడ్పీ మాజీ వైస్ ఛైర్పర్సన్ శాయన పుష్పావతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. చంద్రన్న మన బిడ్డల కోసం దేశం గర్వించదగ్గ రాజధానిని నిర్మిస్తున్నందున ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్, ఎమ్మెల్యే రాము కోరారు. డీఆర్డీఏ, మెప్మా అధికారులు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో సోమవారం వారు సమావేశమయ్యారు. డీఆర్డీఏ, మెప్మా అధికారులు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో వారు సమావేశమయ్యారు. డీఆర్డీఏ ఏరియా కోఆర్డినేటర్ పళ్లెం కనకరావు మాట్లాడుతూ... 30 బస్సుల ద్వారా డ్వాక్రా సంఘాల వారిని తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎంపీడీవో బి.వై. విష్ణు ప్రసాద్, టీడీపీ నాయకులు గుత్తా చంటి పాల్గొన్నారు.



# మార్కులతో పాటు విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం

**●విద్యా ప్రమాణాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు: చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): విద్యార్థులకు మంచి మార్కులతో పాటు విలువలతో కూడిన విద్యాను అందించేలా ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. విద్యా సంస్కరణల్లో భాగంగా మంత్రి లోకేష్ తలపెట్టిన మోడల్ స్కూల్స్ ద్వారా రానున్న రోజుల్లో దేశానికే ఆదర్శంగా ఏపీ మారబోతుందన్నా రాయన. నరసరావుపేట పట్టణం భువనచంద్ర టౌన్ హాల్‌లో జిల్లాస్థాయి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అభినందన సభలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 580కి పైగా మార్కులతో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులు అందర్నీ అభినందించారు. రాష్ట్ర సగటు కంటే మంచిఫలితాలు సాధించినందుకు పల్నాడు జిల్లా విద్యార్థులు, టీచర్లను అభినందించారు. స్టేట్-1 ర్యాంకు పల్నాడు జిల్లా మాచర్ల ప్రాంతానికి రావడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. 598మార్కులు సాధించిన చంద్రికకు అభినందనలు. 596 మార్కులు సాధించిన సమీర, 593మార్కులు సాధించిన అమూల్యలకు ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈసారి మంచిఫలితాలు వచ్చాయన్న జీవీ లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత పాఠశాల విద్య రూపురేఖలే మార్చుతున్నారని తెలిపారు. టీచర్ల నైపుణ్యా లు పెంపొందించేందుకు శిక్షణ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల కోసం కార్యక్రమాలు నిర్వహించ బోతున్నారని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, శాసనసభ్యులు అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలి

**●గౌడ కార్పొరేషన్ ద్వారా బీసీలకు న్యాయం చేయాలి : కొనకళ్ల**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందాలని, అప్పుడే ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని, గౌడ కార్పొరేషన్ ద్వారా గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులకు న్యాయం చేయాలని ఏపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. గొల్లపూడి బీసీ భవన్లో ఏపి గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో కార్పొరేషన్ మొట్టమొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ నారాయణరావు, జాయింట్ మేనేజర్ తనూజ, కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాత జయప్రకాష్ తోపాటు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ.. బీసీ వర్గాలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా ప్రతీ ఎన్నికల్లోనూ అండగా నిలుస్తున్నాయన్నారు. గౌడ కార్పొరేషన్ ద్వారా కార్పొరేషన్ పరిధిలో ఉన్న గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తోపాటు డైరెక్టర్లకు సూచించారు. సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో పైన పేర్కొన్న సామాజికవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత చైర్మన్ జయప్రకాష్ సారథ్యంలో 2014-19 సంవత్సరాల్లో గౌడ కార్పొరేషన్ ద్వారా రూ.110 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటుచేసినా ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా దారుణంగా మోసం చేసిందన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేస్తోందని, ఆదరణ పథకం ద్వారా ఉపకరణాలతోపాటు గ్రూపు రుణాలు ఇస్తోందని, ఇవన్నీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సగౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సామాజికవర్గీయులకు చేరి వారంతా లబ్ధిపొందేలా గురుమూర్తి సారథ్యంలో కృషి చేయాలని నారాయణరావు సూచించారు.

గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు సాధ్యమని, బాధిత వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ మేమున్నామంటూ భరోసా కల్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఆకాంక్షలు, గౌడ కార్పొరేషన్ కలలు సాకారం అవుతామన్నారు. మనపై ఎంతో నమ్మకంతో గౌడ కార్పొరేషన్ బాధ్యతలను అప్పగించిన సీఎం చంద్రబాబు సారథ్యంలో మనమంతా పనిచేస్తూ ఆయన కలల సాకారమే లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు. తాను చైర్మన్ అన్న భావనకంటే మనమంతా ఒక్కటేనన్న భావనతో ఉంటానని, తనకు పెద్ద, చిన్నా, పేద ధనిక తారతమ్యం ఉండని, తాను ఎక్కడైనా ఒదిగే ఉంటానని, మనంపై నమ్మకం ఉంచి మనకు బాధ్యతలు అప్పగించిన చంద్రన్న ఆశయాల సాధనే ధ్యేయంగా పనిచేద్దామని, మనమంతా ఐక్యంగా పనిచేసి గౌడ కార్పొరేషన్కు వన్నె తీసుకువద్దామని గురుమూర్తి పిలుపునిచ్చారు.

# బాపట్ల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలకు వెంటనే మరమ్మత్తులు చేయాలి

బాపట్ల (చైతన్యరథం): మంగళవారం బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయంలో ఐడీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలకు వెంటనే తగిన మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నూతన ఎత్తిపోతల పథకాలకు తగిన ప్రత్తిపాధనలు సిద్ధం చేయాలని తెలియచేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించి రైతులకు తీవ్ర అన్యాయం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కనీస అవసరాలు తీర్చుడానికి నడుం బిగించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ బాగ్యలక్ష్మి, డి.ఈ.ఈ సిరాజ్ అహ్మద్, వేగేశన కిషోర్‌రాజు, మాజీ బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోరా...

## మరోసారి ఫిర్యాదు వస్తే సస్పెన్షన్లే

**●ప్రజలు సమస్యను నా దృష్టికి తీసుకొచ్చే వరకు నిర్లక్ష్యంగానే ఉంటారా?**

**●మున్సిపల్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజలకు సకాలంలో తాగునీరు అందించలేనప్పుడు ఎవరైనా, ఎంతటివారైనా సహించేది లేదని, తాగునీటి సమస్యపై ప్రజలు నాకు ఫిర్యాదుచేసేవరకు మున్సిపల్ సిబ్బంది, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు స్పందించకపోవడాన్ని ఏమనాలని, తీరు మార్చుకోకుంటే బాధ్యులైన వారిని ఇంటికి పంపడం తప్ప మరోమార్గం లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ప్రజల నుంచి వస్తున్న తాగునీటి ఫిర్యాదులపై స్పందించిన మాజీమంత్రి స్థానిక మున్సిపల్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకొచ్చేవరకు అధికారులు, నీటిసరఫరా విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడాన్ని ప్రత్తిపాటి తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురుద్దేశంతో పనిచేసేవారిని సస్పెండ్ చేసి, సాగనంపడం తప్ప మరోమార్గం లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోరా... నాకు ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంటే ఎవరైనా ఉపేక్షించేది లేదు కూటమిప్రభుత్వంలో ప్రజలకు తాగునీరు అందకపోవడం ఏమిటని, చెరువులో పుష్కలంగా నీరున్నా, ప్రజలకు అందకపోవడం ఎవరి తప్పిదమని ప్రత్తిపాటి సిబ్బందిని ప్రశ్నించారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోకుంటే ఎందుకు భరించాలన్నా ఆయన, ఉద్దేశపూర్వకంగా నాకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేవారు ఎంతటివారైనా ఇక ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. కిందిస్థాయి సిబ్బంది మొదలు పైస్థాయి వరకు అందరూ కఠిన చర్యలకు గురికాక తప్పదన్నారు. మీరు చేసే తప్పులవల్ల ప్రజల్లో మాకు చెడ్డపేరు రావాలా ..అలా చేసేవారిని చూస్తూ వదిలేయాలా అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. నీటిసరఫరాలో మీలో మీకు ఏమైనా సమన్వయ లోపాలుంటే పరిష్కరించుకోవాలి గానీ, ప్రజల్ని ఇబ్బంది పెడతారా అని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్టుగానే ఈ ప్రభుత్వంలో కూడా పనిచేస్తామంటే కుదరదని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం చేయలేనివారితో మాకు అవసరంలేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. అర్ధరాత్రి అపరాత్రి అని కూడా లేకుండా సమస్య తెలిసిన వెంటనే సిబ్బంది స్పందించాలని, వేసవిలో ఏవార్డులోనూ, ఏ గ్రామంలోనూ తాగునీరు అందలేదనే మాటే వినిపించకూడదని మాజీమంత్రి ఆదేశించారు. పైపుల ద్వారా నీరుఇవ్వడం వీలుకాకుంటే ట్యాంకర్లద్వారా అయినా నీటిసరఫరా జరగాలన్నారు. పట్టణవ్యాప్తంగా జరుగుతున్న తాగునీటి పైపుల లింకేజీ (అమరిక) పనుల్లో జరిగే జాప్యాన్ని నివారించాలని, సదరు గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో మాట్లాడి, పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి మున్సిపల్ కమిషనర్ని ఆదేశించారు. ప్రజలు బాధల్ని ఎక్కువకాలం భరించరని, ఎంత పేరుమోసిన సంస్థ అయినా సకాలంలో పనులు పూర్తిచేయనప్పుడు ఎందుకు భరించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలైన పండరీపురం, మద్దినగర్, వెంగళరెడ్డి నగర్, 10వ వార్డు, 38వ వార్డులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, తాగునీటి వృథాను అరికట్టి, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రత్తిపాటి సూచించారు. సమస్యలు పరిష్కరించారో లేదో తెలుసుకోవడానికి తానే స్వయంగా వార్డుల్లోకి వెళ్లి ప్రజలు అభిప్రాయాలు తీసుకుంటానని చెప్పారు. మంత్రి ఆదేశాలపై స్పందించిన ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ, ఇతర సిబ్బంది పైపుల లింకేజీ పనులు వారంలో పూర్తయ్యేలా చూస్తామని, సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి

**●నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం**




నూజివీడు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం నూజివీడులోని ఎడమ కాలువ డివిజన్ కార్యాలయంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఇదే విషయమై విజయవాడలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ సర్కిల్ కార్యాలయం నుండి కాంపిటెంట్ అథారిటీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ గత తీర్మానం ప్రకారం కృష్ణానది యాజమాన్యం బోర్డు ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎడమ కాలువ పరిధిలో 2వ, 3వ జోన్‌లో కాలువల నిర్వాహణకు ఎస్టిమేట్లు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని చెప్పారు.

# గ్రామ స్వరాజ్య సాధనకు సమష్టి కృషి

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు

వింజమూరు, (చైతన్యరథం): సమష్టిగా కృషిచేసి గ్రామ స్వరాజ్యం సాధిద్దామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం వింజమూరు మండలంలోని ఏ కిస్తీపురం పంచాయతీలో టీడీపీ గ్రామ కమిటీ ఏర్పాటు సమావేశానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ



సమస్యలు, అలాగే సీసీ రోడ్ల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్తు సరఫరా తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మీ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం మండలం నాయకులు గ్రామ నాయకుల సమక్షంలో గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. గ్రామానికి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి సీనియర్ నాయకులు వని పెంట వెంకటసుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు పొలిటికల్ మేనేజర్ స్థానిక గ్రామ నాయకులు దాట్ల కృష్ణారెడ్డి సర్పంచ్ దాట్ల రమణారెడ్డి దాట్ల రమేష్ రెడ్డి లక్కు వెంకటేశ్వర్ రెడ్డి దిద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి కే శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# కంభం చెరువు అభివృద్ధికి తొలిమెట్టు

## అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముత్తుముల పరిశీలన

గిద్దలూరు, (చైతన్యరథం): కంభం చెరువును టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వ నుండి సానుకూల స్పందన వచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా టూరిజం అధికారి అద్దంకి రమ్యతో కలిసి కంభం చెరువును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరో ఏడాదిలోగా కంభం చెరువు పూర్తి స్థాయిలో టూరిజం కేంద్రంగా మారుతుందన్నారు. ముత్తుముల అశోక్ రెడ్డి పట్టుదలతోకంభం ప్రజల దశబ్దాల నాటి కల తీరనున్నదని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# టిడ్కో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి, టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): టిడ్కో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని దిగువఅబ్బవరంలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో ఇళ్లను మంజూరు చేసిందని ఇందుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులను, కాంట్రాక్టర్లను కోరారు. టీడ్కోలో రోడ్డు పనులు, డ్రైనేజీ, విద్యుత్తు, నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో పేదలకు నిర్మిస్తున్న టీడ్కో ఇళ్ల నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయరాదన్నారు.

## మాట నిలబెట్టుకున్న మారాజు

# సీఎం చంద్రబాబుకు క్షీరాభిషేకం

కోవూరు, (చైతన్యరథం): మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేపథ్యంలో కుడితిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, కొల్లు రవీంద్రకు అగ్నికుల క్షత్రియులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉలుముడి చిన్నయ్య, సైగో రామ్మోహన్, తంబు శ్రీనివాసులు, పొన్నవాడ రామయ్య, ఒలుమూడి మురళి, అప్పాని సుబ్రహ్మణ్యం, అప్పని శ్రీనివాసులు, వేలూరు సతీష్, పాపర్లపాటి సుబ్రహ్మణ్యం, కంచి ఏకాంక్ష తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల జీవితాల్లో ఎన్డీఏ వెలుగులు

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహ యాదవ్

చీరాల, (చైతన్యరథం): బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహ



యాదవ్ అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ 2 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు విచ్చేసి అమరావతి రాజధాని పునర్నిర్మాణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, అక్కయ్యపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాముడు, చీరాల నగర్ సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నేత మాలేపాటి భానుచందర్ గారి జన్మదిన వేడుకలు దగదర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. దగదర్తి మండలంలోని దామవరం, దగదర్తి గ్రామాల యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి వచ్చిన పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు పిలుపు



కందుకూరు, (చైతన్యరథం): పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ సహకారంతో కందుకూరు పట్టణ మండల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కేవలం భర్త సంపాదన పైనే ఆధారపడకుండా టైలరింగ్ నేర్చుకుని తద్వారా వచ్చే సంపాదనతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహిళలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కందుకూరు పట్టణ, గ్రామీణ మహిళలకు ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామమని ప్రతి మహిళ టైలరింగ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైలరింగ్ నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పించి 90 రోజుల తర్వాత ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య,



షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీను, మహర్షి శ్రీను, అత్తంటి శ్రీహరి నాయుడు, గడ్డం మాలకొండయ్య, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను, పువ్వాడి కోటయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ నాగూర్, గుర్రం మధు, కళ్యాణ్, మహిళా నాయకులు కల్లూరి శైలజ బత్తిన ఆదెమ్మ, కంసాని మయూరి, ఎస్తేరమ్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




కడప మాధవి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హార్టీకల్చర్ కాంక్లేవ్ 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్ళను సందర్శించారు.




# సమన్వయంతో ముందుకు సాగుదాం

## తెలుగుదేశం పార్టీలో ఉన్నన్ని మంచి విధి విధానాలు ఏ పార్టీలో లేవు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, (చైతన్యరథం): అన్ని వర్గాలను కలుపుకొని పోతూ సమన్వయంతో తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిద్దామని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీలో జరిగిన గ్రామ కమిటీ ఏర్పాటుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బుక్కాపురం పంచాయతీలోని తొగటపాలెం గ్రామంలో జరిగిన కమిటీ సమావేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు గ్రామ సమస్యలను వినతి రూపంలో అందజేశారు. ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్, త్రాగునీరు, సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్న విధివిధానాలు ఏ పార్టీలో లేవన్నారు. క్షేత్రస్థాయి నుండి గ్రామ కమిటీలు, తరువాత మండల కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా తెలుగుదేశం పార్టీ విధి విధానాలు ఉంటాయన్నారు. అందుచేత మీ గ్రామంలో జరిగే గ్రామ కమిటీలకు హాజరయ్యానన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలల కాలం దాటుతోందని ఒకసారి గ్రామంలో కూడా పర్యటించి, మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరిద్దామని వచ్చానని తెలిపారు. మరోసారి ప్రజా దర్బార్ నిర్వహించి అధికారుల సమక్షంలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మండల నాయకులు మరియు గ్రామ నాయకుల సమక్షంలో జరిగిన ఈ కమిటీ సమావేశంలో, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, గ్రామ నాయకులు పాములపాటి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.








### బహుముఖ సేవాసంస్థ

# ఆర్డీటీకి అండగా ఉంటాం

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టీకరణ

అనంతపురం, (చైతన్యరథం): ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌తో మంగళవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్‌పై చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తామని ఎమ్మెల్యే మాటిచ్చారు. ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి కేంద్రానికి వివరిస్తామన్నారు. ఈ సంస్థ సేవలు ఆగిపోతే వేలాది మంది ఇబ్బంది పడుతారన్నారు. కచ్చితంగా దీనిపై కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. మంగళవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఉన్న ఎమ్మెల్యేని కలిసి ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం కారణంగా జరుగుతున్న నష్టాన్ని వివరించారు. సేవ్ ఆర్డీటీ కన్వీనర్ షకీల్ షఫీతో పాటు వైసీపీ, సీపీఎం ఇతర పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ పేరుతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వేశామని షకీల్ షఫీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోతే ఈ ప్రభావం కొన్ని వేల మందిపై ఉంటుందని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎమ్మెల్యేలంతా ఈ విషయం మీద ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పరిస్థితిని తెలియజేస్తామన్నారు. 2వ తేదీన ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని ఈ సమయంలో ముఖ్యమంత్రి ద్వారా ఆర్డీటీ గురించి చెబుతామన్నారు. ఒకవేళ ప్రధాని పర్యటనలో అది కుదరకపోతే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ద్వారా కేంద్రం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఆర్డీటీ కోసం తన వంతు ప్రయత్నం కచ్చితంగా ఉంటుందని ఇందుకోసం ఢిల్లీ వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, కార్పొరేటర్ గౌస్ బెగ్, డిస్కవరీ అనిల్ కుమార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, తెలుగుయువత ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ నాయకులు ఇసాక్, సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు అండగా టీడీపీకి నమ్మకంగా నిలవండి : ఎమ్మెల్యే సునీత

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వేపకుంట బోయపాటి సుధాకర్



రాప్తాడు, (చైతన్యరథం): మార్కెట్ కొత్త కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మొత్తం 15మంది సభ్యులు ఉన్నారు. చైర్మన్‌గా వేపకుంట బోయపాటి సుధాకర్, వైస్ చైర్మన్ గంగులకుంట కృష్ణయ్య, డైరెక్టర్లుగా దేవరకొండ సాలమ్మ, ఎస్.శివ లక్ష్మీ, చెన్నకేశవ నాయుడు, పోతన్న, బాలు నాయక్, రఘునాథ్ రెడ్డి, జెన్నె నాగలక్ష్మి, రామాంజినమ్మ, లక్ష్మీనరసమ్మ, అంకె మంజునాథ్, వరలక్ష్మి, రఫీ, గోనుగుంట్ల సౌమ్య నియమితులయ్యారు. ఇందులో 8మంది ఓసీలు, నలుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒక ఎస్టీకి అవకాశం కల్పించారు. చైర్మన్ సుధాకర్ తదితరులు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసి కమిటీని ప్రకటించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం సభ్యులంతా కలిసి పని చేయాలన్నారు. మార్కెట్ యార్డులో సేవలు మరింత పెంచాలని.. రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యే సునీతకు మంచి పేరు వచ్చే విధంగా పని చేస్తామని చైర్మన్ సుధాకర్ తెలిపారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్

వెంకటాపురం, (చైతన్యరథం): జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంస్) చైర్మన్‌గా నియమితులైన కనగానపల్లి మండలం టీడీపీ నాయకుడు నెట్టెం వెంకటేష్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తనకు డీసీఎంస్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపేందుకు వందల మందితో కలిసి రామగిరి మండలం వెంకటాపురం వెళ్లారు. ముందుగా పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే సునీతను కలిసి ఘనంగా సత్కరించారు. సునీత నెట్టెం వెంకటేష్‌ను రాప్తాడు మార్కెట్ కమిటీ చైర్మన్ బోయపాటి సుధాకర్‌ను సత్కరించారు. ఎమ్మెల్యే సునీత సహకారంతోనే తమకు ఈ పదవులు వచ్చాయని, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు సునీతమ్మకు ఎప్పటికీ రుణపడి ఉంటామని నెట్టెం వెంకటేష్, సుధాకర్ అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా మెరుగైన సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలన్నారు.



# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ



- తేదీ, సమయం, టార్గెట్లను సైన్యమే నిర్ణయిస్తుంది
- ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే దేశ సంకల్పం
- అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధాని మోదీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ప్రతిస్పందించే విషయంలో.. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్, త్రివిధ దళాధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి భారత్ కృతనిశ్చయంతో ఉందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. హహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిస్తామని అన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పాత్రను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలోకి తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

**నేడు వరుస భేటీలు..**

మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ (సీసీఎస్) బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో సీసీఎస్ భేటీ కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ కూడా సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీలు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కెనడా ఎన్నికల్లో కార్నీ విజయం

*భారత్‌తో సంబంధాలు మెరుగయ్యే అవకాశం*





న్యూఢిల్లీ: కెనడా ఎన్నికల్లో లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. దీంతో నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కార్నీకి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో కాలంగా భారత్, కెనడా ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, చట్టపరమైన పాలన పట్ల దృఢమైన వైఖరి, నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. కెనడాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి, ప్రజలకు మరిన్ని అవకాశాలు కల్పించడానికి భవిష్యత్తులో ఆ దేశంతో కలిసి పని చేయడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని తెలిపారు.

ఇటీవల కెనడాతో సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాతో కెనడాకు విభేదాలు నెలకొన్నాయి. అంతే కాకుండా ఆ దేశంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవితో పాటు, పార్టీ నాయకత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ట్రూడో స్థానంలో నూతన ప్రధాన మంత్రిగా మార్క్ కార్ని నియమితులయ్యారు. ట్రూడో భారత్ పట్ల వ్యతిరేక వైఖరితో వ్యవహరించినప్పటికీ కార్నీ అధికారం చేపట్టినప్పటి నుంచి భారత్‌కు మద్దతుగానే ఉన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి కార్నీ మరోసాని ప్రధాని బాధ్యతలు చేపట్టనుండటంతో కెనడా, భారత్ మధ్య దెబ్బతిన్న సంబంధాలు మెరుగయ్యే ఆవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

భారత్‌తో దౌత్య, వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నాలు చేస్తామని కార్నీ అనేకసార్లు బహిరంగంగా ప్రకటించారు. భారత్‌లో సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి కృషి చేస్తామని కార్నీ పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్ తో సంబంధాలు కలిగిఉంటారన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునర్నిర్మితమవుతున్న సమయంలో భారత్, కెనడా వంటి దేశాలు భాగస్వామ్య ఆర్థికవ్యవస్థను నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని తాను నమ్ముతున్నానని తెలిపారు. ఎన్నికల్లో గెలిచి తాము తిరిగి అధికారం చేపట్టగానే భారత్‌తోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కెనడా, భారత్ మధ్య అదికారిక ద్వైపాక్షిక సంబందాలను మెరుగుపరుచుకుంటామన్నారు. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు మెరుగవ్వనున్నాయి. ఆ దేశంలో చదువుకోవాలనుకునే భారత విద్యార్థులకు కూడా ఇవి ప్రయోజనకరంగానే ఉంటాయి.

**భారత్ పై ట్రూడో అక్కసుతో విభేదాలు..**

దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య 2013 నుంచి సంబంధాలు దెబ్బతిన్నాయి. జస్టిన్ ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. భారత నిఘా సంస్థలపై ఎటువంటి ఆధారాలు చూపకుండానే కెనడా సర్కారు. నిందలు మోపింది. ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. దీంతో ఇరు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను వెనక్కి పంపించాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య మారం మరింత పెరిగింది.

# పాక్ ఎయిర్‌లైన్లకు మన గగనతలం మూసివేత?

*- పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం*

న్యూఢిల్లీ: మన గగనతలంపై పాకిస్థాన్ విమానయాన సంస్థల విమానాలకు అనుమతి రద్దు చేసే అంశాన్ని కేంద్రం పరిశీస్తున్నట్లు తెలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్ముతోంది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

అయితే ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే, ఆది పాక్ విమానయాన సంస్థలపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలం మీదుగా వెళ్లాల్సిందే.

ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన పాక్ ఎయిర్ లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది..

ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత విమానయాన సంస్థలు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1,20,000 డాలర్లు వసూలుచేసింది. ఇప్పుడు ఆ మొత్తాన్ని ఆ దేశం నష్టపోవాల్సిందే. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

# దేశ భద్రతకు స్పైవేర్ ఉపయోగిస్తే తప్పేముంది?

*- పెగాసస్‌పై విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య*



న్యూఢిల్లీ: జాతీయ భద్రత కోసం స్పైవేర్ ఉపయోగించడంలో తప్పులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. పెగాసస్ స్పైవేర్ వ్యవహారం 2021లో సంచలనం సృష్టించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఈ స్పైవేర్‌తో పాత్రికేయులు, పౌరసమాజం ప్రముఖులపై నిఘా పెట్టారంటూ అప్పట్లో రాజకీయ దుమారం రేగింది. దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కీలకవ్యాఖ్యలు చేసింది.

జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగిఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే, అది ఎలా, ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పిటిషన్ తరపున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేరు ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్త జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు.

దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది.. అయితే, దాన్ని ఎవరిపైనా ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. గూఢచర్యం ఆరోపణలపై ఏర్పాటు చేసిన కమిటీ ఇన్వెస్టిగేషన్ నివేదికను బహిర్గతం చేయలేమని, ఇది దేశ భద్రత, సార్వభౌమాధికారిని సంబంధించిన అంశమని పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరికీ తెలుసునని, మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. పైగాసస్ స్పైవేర్‌ను వారిపై ఉపయోగించినట్టు ఎవరైనా అనుమానిస్తే వారు కోర్టును ఆశ్రయించవచ్చని, నిజంగానే వారిని టార్గెట్ చేశారా లేదా అనే దానిపై సమాచారం అందిస్తామని ధర్మాసనం తెలిపింది. సాంకేతిక బృందం నివేదక అనేది వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్ కాదని స్పష్టం చేసింది.

**ఏంటీ పెగాసస్ దుమారం..?**

ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ అనే సంస్థ పెగాసస్ స్పైవేర్‌ను అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను పలు ప్రభుత్వాలు, ప్రభుత్వాల ఆధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటుంది. అయితే, ఈ పెగాసస్ ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేసిందంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది.

# వైమానిక దాడుల భయం

## రాడార్ వ్యవస్థలను తరలిస్తున్న పాక్



పహల్గాం ఉగ్రదాడితో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. అలాగే తమపై భారత్ వైమానిక దాడులు చేయొచ్చని భయపడుతోన్న పాకిస్థాన్ ఆ దిశగా చర్యలు చేపడుతోంది. దాంతో నియంత్రణ రేఖ వెంబడి పాక్ బలగాలు అప్రమత్తమవుతున్నాయి. భారత వైమానిక దాడులను పసిగట్టడానికి సియాల్‌కోట్ ప్రాంతానికి పాకిస్థాన్ సైన్యం తన రాడార్ వ్యవస్థలను తరలిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ సరిహద్దుకు 58కి.మీ. దూరంలో ఉన్న ఖోర్ కంటోన్మెంట్ వద్ద టీపీఎస్-77 రాడార్ సైట్‌ను ఏర్పాటుచేసింది. టీపీఎస్-77 మల్టీ-రోల్ రాడార్ అనేది అత్యంత సామర్థ్యం గల రాడార్ వ్యవస్థ. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులను గమనించేందుకు, ఎయిర్ ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తారు. గతవారం భారత్ రఫేల్ సహా ఫ్రంట్లైన్ ఫైటర్ జెట్లు పెద్దఎత్తున సైనిక విన్యాసంలో పాల్గొన్నాయి. మరోవైపు మన నౌకాదళం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం.. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈమేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకార దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగే అవకాశం ఉందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. "ఇప్పుడు అది (ప్రతీకార దాడి) జరగనున్న విషయం కాబట్టి.. మా బలగాలను అప్రమత్తం చేశాం. దాడులు జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి. ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం" అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారితీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

# ఐక్యతే మన బలం



## ఎట్టి పరిస్థితుల్లో ట్రంప్‌నకు చాన్స్ ఇవ్వొద్దు: కార్నీ

కెనడాలో అధికార లిబరల్ పార్టీ మరోసారి అధికారం చేపట్టడం దాదాపు ఖాయమైంది. దీంతో విజయం దిశగా దూసుకెళ్తోంది. నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈనేపథ్యంలో ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి, విచ్ఛిన్నం చేసి కెనడాను సొంతం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో అమెరికా సుంకాలు, విలీనానికి సంబంధించిన బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కెనడియన్లు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధంలో అగ్రదేశంపై తాము గెలుస్తామని కార్నీ ప్రజలకు హామీ ఇచ్చారు. అమెరికా తమకు చేస్తున్న ద్రోహాన్ని ఎన్నటికీ మరిచిపోవని.. దీనినుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా కెనడా అనుసరిస్తున్న ఐక్యత, అభివృద్ధి, స్థితిస్థాపకత వంటి విలువలను తాను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి కొన్ని నెలలు సవాలుగా ఉండొచ్చని.. అయినప్పటికీ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కెనడా గతంలోకంటే బలంగా పుంజుకుంటుందని అన్నారు. ఎన్నికల్లో తమకు గట్టి పోటీ ఇచ్చినందుకు ప్రతిపక్ష నాయకుడు పోయిలివ్రేను కార్నీ అభినందించారు. దేశ అభివృద్ధి విషయంలో తామందరం ఒకేలా ఆలోచిస్తామని తెలిపారు. కెనడా తమలో విలీనం కావాలని ఇప్పటికే పలుమార్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. నేడు ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో ఆయన మరోసారి టారిఫ్ ప్రస్తావన తీసుకువచ్చారు. కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరితే.. ఇప్పటివరకు విధించిన సుంకాలను పూర్తిగా తొలగిస్తానన్నారు. యూఎస్‌తో ఎలాంటి సరిహద్దులు లేకుండా ప్రజలందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తామని.. వాణిజ్యం, వ్యాపారాల్లో ప్రతికూలతలు లేకుండా అన్నిరకాల సానుకూల చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రతిపాదనకు ఒప్పుకుంటే ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని.. లేదంటే ప్రతియేటా ఆ దేశానికి ఇస్తున్న వందల బిలియన్ డాలర్ల సబ్సిడీని ఆపేస్తామని హెచ్చరించారు.



# రెస్టారెంట్‌లో అగ్నికీలలు

## చైనాలో 22మంది దుర్మరణం

చైనాలో విషాద ఘటన చోటుచేసుకుంది. లియోనింగ్ ప్రావిన్స్‌లోని లియోయాంగ్ నగరంలో మంగళవారం ఓ రెస్టారెంట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 22మంది మృతిచెందారు. మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 22మంది మృత్యువాత పడగా.. మరో ముగ్గురికి గాయాలైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. అయితే, ప్రమాదానికి కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు జిన్పింగ్ స్పందించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు చికిత్స అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నెలలోనే చైనాలో ఇది రెండో అతి పెద్ద అగ్నిప్రమాదం కావడం గమనార్హం. ఏప్రిల్ 9న నార్త్ చైనాలోని హెబీ ప్రావిన్స్‌లోని నర్సింగ్ హోంలో జరిగిన అగ్నిప్రమాదంలో 20మంది వృద్ధులు మృతి చెందారు. చెంగ్డే నగరంలోని లాంగువా కౌంటీలోని నర్సింగ్ హోంలో మంటలు చెలరేగిన సమయంలో 39మంది వృద్ధులు భవనంలో ఉండగా.. 20మంది ప్రాణాలు కోల్పోవడం అప్పట్లో విషాదం రేపింది.

# ఆటో పరిశ్రమపై ట్రంప్ పట్టువిడుపు



ఆటో మొబైల్ పరిశ్రమపై కొంచెం మెతకవైఖరి అవలంభించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించినట్టు ఆ దేశ మీడియా కథనాలు వెలువరించాయి. తన పాలనలో తొలి 100 రోజులు పూర్తయిన సందర్భంగా డెట్రాయిట్‌లో మంగళవారం ర్యాలీ నిర్వహించాలని ఆయన భావించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కార్లను దిగుమతి చేసుకొంటున్న కంపెనీలు చెల్లించాల్సిన 25 శాతం పన్నుతప్ప మిగిలిన వాటికి చెల్లించాల్సిన అవసరం ఉండదు. అంటే.. స్టీలు, అల్యూమినియం దిగుమతులపై కొంత మినహాయింపు లభించనుంది. ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. దీంతోపాటు విదేశీ ఆటోమొబైల్ విడిభాగాల చెల్లింపులకు ట్రంప్ కార్యవర్గం అనుమతిస్తోంది. వాస్తవానికి మే 3నుంచి వీటిపై లెవీలు విధించాల్సి ఉంది. ట్రంప్ సుంకాల యుద్ధంలో తీవ్రంగా ప్రభావితమైన రంగాల్లో ఆటోమొబైల్ కూడా ఒకటి. మెక్సికో, కెనడా నుంచి దిగుమతులు అసాధ్యంగా మారిపోయాయి. డెట్రాయిట్‌లోని చాలా కార్ల తయారీదార్లకు ఈ దేశాల్లో పెట్టుబడులున్నాయి. ట్రంప్ తన మొదటివిడత పాలన సమయంలో నార్త్ అమెరికా ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్స్‌పై చర్చలు జరపడంతో వారు తమ పెట్టుబడులను కొనసాగించారు. మరోవైపు ఈ కార్ల ధరల పెంపు వాటి విక్రయాలను దెబ్బతీస్తాయనే భయాలు ఉన్నాయి. ఇక అమెరికా వాణిజ్య మంత్రి హూవర్డ్ లుట్నిక్ మాట్లాడుతూ కీలక భాగస్వామ్యాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారని వాల్ స్ట్రీట్ వెల్లడించింది. "దేశీయ కంపెనీలను ప్రోత్సహించేందుకు ట్రంప్ చేసుకోబోయే డీల్ ఆయన వాణిజ్య విధానానికి పెద్ద విజయంగా నిలుస్తుంది. దేశీయంగా కార్ల తయారీకి సిద్ధంగా అవసరమైన మార్గం కల్పిస్తుంది" అని వెల్లడించారు. తాజా మార్పులను అమెరికా ఆటో మొబైల్ పరిశ్రమ స్వాగతించింది.

# హమాస్‌పై ఇజ్రాయెల్ మరో దాడి

## ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టే ప్రణాళిక

హమాస్‌ను ఇప్పటికే సైనికపరంగా దాదాపు అణచివేసిన ఇజ్రాయెల్.. దాని ఆర్థిక మూలాలను కూడా దెబ్బతీసేందుకు వ్యూహరచన మొదలు పెట్టింది. ఇజ్రాయెల్ నుంచి గాజాకు వెళ్లిన కరెన్సీ నోట్లను రద్దు చేయాలని ఇయల్ ఓఫర్ ప్రభుత్వానికి సూచించాడు. ఇప్పటికే ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ కూడా షెకెల్ (ఇజ్రాయెల్ కరెన్సీ) రద్దు చేయాలని గతవారం కోరారు. కానీ, దీనికి ఇజ్రాయెల్ రిజర్వుబ్యాంక్ అంగీకరించలేదు. "గాజా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నగదుపైనే ఆధారపడి ఉంది. అక్కడ వందల దుకాణాలు నగదులోనే ట్రేడింగ్ నిర్వహిస్తాయి. వీరు అత్యధికంగా 20-50 షెకెల్స్ నోట్లనే వినియోగిస్తారు. కాకపోతే గాజా వ్యాపారులు ఇప్పుడు వీటిని పెద్దగా ఆమోదించడంలేదు. వీటిని గత కొన్నేళ్లుగా బ్యాంక్ ఆఫ్ ఇజ్రాయెల్ ముద్రించి.. గాజాలోని బ్యాంక్ బ్రాంచులకు పంపింది. వీటినే ఏటీఎం యంత్రాల్లో లోడ్ చేశారు. ఇక హమాస్ పోలీసులు చాలామంది వ్యాపారులకు రక్షణ నిమిత్తం, ఐరాస ఏజెన్సీలు సాయం తరలించే ట్రక్కుల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసేవారు. దీంతో ఈజిప్ట్‌నుంచి గాజాలోకి వచ్చే చమురుపై కూడా హమాస్‌కు ఆదాయం ఉంది. ఈరకంగా హమాస్ వద్ద యుద్ధ సమయంలో దాదాపు 4-5 బిలియన్ షెకెల్స్ నిధులుండేవి. దీనిలో బిలియన్ షెకెల్స్‌ను జీతాలు, కొత్త నియామకాలకు వెచ్చించింది. ఇక పాలస్తీనా అథారిటీ, ఇతర సంస్థల నుంచి పాలస్తీనాకు ప్రతినెలా దాదాపు 200 మిలియన్ షెకెల్స్ ఆన్‌లైన్‌లో వస్తున్నాయి. దీనికి వారు నగదుగా మార్చుకోవాలంటే హమాస్ నియంత్రణలోని వారికే కమిషన్లు చెల్లించాల్సి వస్తోంది. ప్రస్తుతం హమాస్ వద్దే అత్యధికంగా షెకెల్స్ నోట్లు ఉన్నాయి" అని ఇయాన్ ఓఫర్ వెల్లడించారు. ఆయన గాజా ఆర్థిక పరిస్థితిపై కొన్నేళ్లగా పరిశోధన చేస్తున్నారు.

ఏ సిరీస్ నోట్లు గాజాకు చేరుతున్నాయో.. ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యాంకుకు అవగాహన ఉంటుందని ఓఫర్ పేర్కొన్నారు. గాజా ఆర్థిక వ్యవస్థ మూసుకుపోయి ఉండటంతో.. ఆ నోట్లు అక్కడే ఉండే అవకాశాలు బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిల్లో ఎక్కువగా హమాస్ ఆధీనంలో ఉండొచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ కొన్ని సిరీస్ నోట్లను రద్దు చేయాలని సూచించారు. హమాస్‌ను ఆర్థికంగా మరింత దెబ్బతీయొచ్చని సూచించారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఇలాంటి ప్రతిపాదన చేయగా.. సెంట్రల్ బ్యాంక్ నిరాకరించింది. దీనిపై గిడియాన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

### మెహుల్ చోక్సీకి

# బెల్జియం కోర్టులో ఎదురుదెబ్బ

కుట్ర, మోసం, అవినీతి అభియోగాలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తన అరెస్టుని ఛోక్సీ బెల్జియం కోర్టులో సవాల్ చేశారు. అయితే, న్యాయస్థానంలో అతడికి ఎదురుదెబ్బ తగిలింది. చోక్సీ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరగ్గా.. కోర్టు కేసును వాయిదా వేసింది. తదుపరి విచారణ ఎప్పుడు ఉంటుంది అనేది తెలియరాలేదు. ఈ పిటిషన్‌లో అతడు బెల్జియం అధికారులపై పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. తన అరెస్టుకు సంబంధించి అధికారులు సరైన చట్ట విధానాలను అనుసరించలేదని, తన ప్రాథమిక హక్కులకు సైతం భంగం కలిగించారని ఆరోపించాడని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇక, గతవారం బెయిల్ కోసం ఛోక్సీ పిటీషన్ దాఖలు చేశారు. అయితే, న్యాయస్థానం దాన్ని తిరస్కరించింది. ఈ విషయాన్ని ఛోక్సీ న్యాయవాది విజయ్ అగర్వాల్ వెల్లడించారు. ఛోక్సీ తీవ్ర అనారోగ్యం పాలయ్యారని, క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నారని అగర్వాల్ తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకుకై దాదాపు రూ.13 వేల కోట్లకు పైగా మోసం చేశారని 2018లో ఆరోపణలు వెల్లువెత్తిన అనంతరం ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా- బార్బుడాకు వెళ్లగా.. నీరవ్ మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. చోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని గత నెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన సతీమణి ప్రీతి ఛోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు 'ఎఫ్ రెసిడెన్సీ కార్డ్' పొందాడు. అందుకు అతడు తప్పుడు పత్రాలు సమర్పించినట్టు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా.. అతడికి భారత్‌లో అంటిగ్వాలో పౌరసత్వాలు ఉన్న విషయాన్ని దాచి పెట్టాడు. ఈ కారణాలతోనే అక్కడి అధికారులు ఛోక్సీని అరెస్టు చేశారు. మరోవైపు.. అతడిని భారత్‌కు రప్పించేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

స్పోర్ట్స్

చైతన్యరథం



## నా కొడుకు సపోర్ట్ చేసిన స్టాఫ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

*- వైభవ్ సూర్యవంశీ తండ్రి*

*రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ శతకం సాధించడంపై అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ సంతోషం వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాయల్స్ జట్టుతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, సపోర్ట్ స్టాఫ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారంతోనే తన కొడుకు కల నెరవేరిందని చెప్పారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో చెలరేగిన విషయంతో తెలిసిందే.*

*35 బంతుల్లో సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్నవయస్కుడిగా వైభవ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో 5 వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. ఈ సెంచరీతో సూర్యవంశీ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది.*

**వారికి ధన్యవాదాలు..**

*వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ శ్రమ ఎంతో ఉంది. వైభవ్‌ను క్రికెటర్‌గా తీర్చిదిద్దేందుకు తనకు ఉన్న పొలాన్ని కూడా అమ్మేశారు. ఆ త్యాగానికి ఫలితం దక్కడంతో ఆయన ఆనందానికి హద్దే లేకుండా పోయింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ షేర్ చేసిన వీడియోలో.. తన కొడుకు కెరీర్‌కు సహకరించిన వారికి సంజీవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.*

*'వైభవ్ తన సెంచరీతో మా ఊరు, మా రాష్ట్రం బిహార్‌తో పాటు యావత్ దేశం గర్వపడేలా చేశాడు. మాకు ఇంతకన్నా సంతోషం లేదు. ఈ సెంచరీని మేం సెలెబ్రేట్ చేసుకుంటున్నాం. గత మూడు-నాలుగు నెలలుగా వైభవ్ ఆటపై పని చేసిన రాజస్థాన్ రాయల్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. అలాగే వైభవ్ ఆటను మరింత మెరుగుపర్చిన హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు సపోర్ట్ స్టాఫ్‌కు నా కృతజ్ఞతలు.*

**ఆయనకు స్పెషల్ థ్యాంక్స్**

*వైభవ్ కూడా చాలా కష్టపడ్డాడు. దాని ఫలితమే ఈ సెంచరీ. బిహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ తివారికి కూడా ధన్యవాదాలు. పిన్న వయసులోనే బిహార్ దేశవాళీ టీమ్‌కు ఎంపిక చేసి తుది జట్టులో ఆడే అవకాశం ఇచ్చారు.'అని సంజీవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు.*

*తన తల్లిదండ్రుల కారణంగానే తాను ఈ స్థాయిలో ఆడుతున్నానని వైభవ్ సూర్యవంశీ తెలిపాడు. తన ఆట కోసం తన తండ్రి పనిని వదులుకున్నాడని, తన అన్న ఆ బాధ్యతలు చేపట్టాడని చెప్పాడు. ఇల్లు గడవడానికి కష్టమైనా.. తన తండ్రి అండగా నిలిచాడని సూర్యవంశీ పేర్కొన్నాడు.*

# ఢిల్లీపై కేకేఆర్ విజయం!

*- 14 పరుగుల తేడాతో గెలుపు*



ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసులో కోల్‌కతా నైట్ రైడర్స్ తన ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందగా టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 204 పరుగులు చేయగలిగింది. అంగ్‌క్రిష్ రఘువంశీ 44 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ జట్టులో డుప్లెసిస్(62), కెప్టెన్ అక్షర్ పటేల్(43) రాణించారు. చివరలో విప్రజ్ నిగమ్(38) పోరాడినా ఫలితం లేకపోయింది.

కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ ఢిల్లీ కొంపముంచాడు. డుప్లెసిస్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి కీలక ఆటగాళ్లను ఔట్ చేసి ఢిల్లీ నడ్డివిరిచాడు. కేఎల్ రాహుల్ సునీల్ నరైన్ రనౌట్ చేసి పెవిలియన్ కు పంపాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 3 వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి 2 వికెట్లు తీశాడు. అనుకుల్ రాయ్, వైభవ్ అరోరా, ఆండ్రీ రస్సెల్ తలో వికెట్ తీశారు.

**డుప్లెసిస్, అక్షర్, విప్రజ్ పోరాటం వృథా**

205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు తొలి ఓవర్ లోనే బిగ్ షాక్ తగిలింది. అనుకుల్ రాయ్ బౌలింగ్ లో అభిషేక్ పోరెల్(4) రస్సెల్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన ఫాఫ్ డుప్లెసిస్(62) అద్భుతంగా ఆడాడు. కానీ వైభవ్ అరోరా బౌలింగ్ లో కరుణ్ నాయర్(15) రింకూ సింగ్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం 60 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ రనౌట్ గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో ఢిల్లీ జట్టు కష్టాల్లో పడింది. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ అక్షర్ పటేల్(43) డుప్లెసిస్ తో కలిసి అద్భుతంగా ఆడాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ వీరిని సునీల్ నరైన్ విడదీశాడు. 136 పరుగుల వద్ద అక్షర్ పటేల్ ను సునీల్ నరైన్ ఔట్ చేశాడు. అదే ఓవర్ లో మంచి ఫామ్ లో ఉన్న ట్రిస్టన్ స్టబ్స్ ను కూడా ఔట్ చేశాడు. అనంతరం 16వ ఓవర్ రెండో బంతికి డుప్లెసిస్ ఔట్ కావడంతో ఢిల్లీ పరాజయం ఖరారైంది. చివరలో విప్రజ్ నిగమ్ పోరాడినా ఫలితం లేకుండా పోయింది.

**కోల్ కతా బ్యాటర్లలో రాణించిన రఘువంశీ, రింకూ సింగ్**

ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక ప్లేఆఫ్స్ పోరులో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ స్కోరు చేసింది. కోల్‌కతా బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 204 పరుగులు చేయగలిగింది.. ఓపెనర్లలో సునీల్ నరైన్ 27 పరుగులు చేయగా.. రహ్మానుల్లా గుర్బాజ్ 26 పరుగులు చేశాడు. దాంతో కోల్‌కతా పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేయగలిగింది. కోల్ కతా వేగంగా పరుగులు చేస్తున్న సమయంలో ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ ఈ జోడీని విడదీసి తొలి వికెట్ సాధించాడు. గుర్బాజ్ ఔటైన తర్వాత సునీల్ నరైన్ విప్రజ్ నిగమ్ ఎల్బీగా వెనుదిరిగాడు. ఆ తర్వాత కెప్టెన్ అజింక్యా రహానే(26), అంగ్ క్రిష్ రఘువంశీ(44) అద్భుతంగా ఆడారు. అక్షర్ పటేల్ రహానే, వెంకటేశ్ అయ్యర్(7)లను ఔట్ చేసి కోల్ కతా జట్టును కష్టాల్లోకి నెట్టాడు.

అనంతరం కోల్‌కతా బాధ్యతను రఘువంశీ తీసుకున్నాడు. బౌండరీలతో రెచ్చిపోయి జట్టు స్కోరును 150 దాటించాడు. హాఫ్ సెంచరీగా దగ్గరగా వెళ్లిన రఘువంశీని చమీర పెవిలియన్ కు పంపాడు. రఘువంశీ అజింక్యా రహానే, రింకూ సింగ్(36)లతో కలిసి పార్టనర్ షిప్ ను నెలకొల్పాడు. 18వ ఓవర్ మూడో బంతికి రింకూ సింగ్ ను విప్రజ్ ఔట్ చేశాడు. అనంతరం ఆండ్రీ రస్సెల్(17), పావెల్(5), చివరలో ఆడారు. మిచెల్ స్టార్క్ 20వ ఓవర్లో ఆండ్రీ రస్సెల్ తొలి బంతినే సిక్సర్ బాదాడు. రస్సెల్ సిక్సర్ బాదడంతో కోల్ కతా జట్టు 200 మార్కును దాటింది. ఆ ఓవర్లో మూడో బంతికే పావెల్ ఎల్బీగా వెనుదిరగగా.. నాలుగో బంతికి అనుకుల్ రాయ్(0)ని చమీర డైవింగ్ క్యాచ్ తో పెవిలియన్ కు పంపాడు. ఐదో బంతికి రస్సెల్ రనౌట్ గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో కోల్ కతా జట్టు 9 వికెట్లు కోల్పోయి 204 పరుగులు చేయగలిగింది. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు పడగొట్టగా.. విప్రజ్ నిగమ్ 2 వికెట్లు తీశాడు. అక్షర్ పటేల్ కూడా రెండు వికెట్లు పడగొట్టగా.. చమీర ఒక వికెట్ తీశాడు.

## ముక్కోణపు సిరీస్..

# భారత మహిళల జట్టు మరో అద్భుతం

*- దక్షిణాఫ్రికాపై భారత్ ఘనవిజయం*



శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత మహిళల జట్టు మరో అద్భుతమైన విజయాన్ని సాధించింది. శ్రీలంకను ఓడించిన తర్వాత ఇప్పుడు టీమిండియా దక్షిణాఫ్రికాను కూడా సులభంగా ఓడించింది. ఇది భారత్‌కు వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో భారత ఆఫ్ స్పిన్నర్ స్నేహ్ రాణా అద్భుతంగా రాణించింది. టీమిండియాను విజయం దిశగా నడిపించేందుకు అద్భుతంగా బౌలింగ్ చేసి 5 వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్ లో 15 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది.

టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఈ స్కోరు అంత పెద్దదేం కాదు కానీ మంచి స్కోరు అని చెప్పవచ్చు. భారత బ్యాటర్ ప్రతీకా రావల్ 91 బంతుల్లో 78 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. ప్రతీకా రావల్ తన బ్యాటింగ్‌లో 7 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టింది. ప్రతీక తప్ప మరే ఇతర బ్యాటర్ 50 పరుగుల మార్కును దాటలేకపోయారు. చివరి ఓవర్లో జెమీమా(41), రిచా ఘోష్(24) వేగంగా పరుగులు సాధించడంతో జట్టు గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది. హర్మన్ ప్రీత్ కౌర్(41), స్మృతి మంధాన(36), హర్లీన్ డియోల్(29) రాణించారు.

దక్షిణాఫ్రికా లక్ష్యాన్ని ఛేదించడం ప్రారంభించినప్పుడు వారికి చాలా మంచి ఆరంభం లభించింది. కెప్టెన్ లారా వొల్వార్డ్, ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి మొదటి వికెట్ కు 140 పరుగులు జోడించారు. మ్యాచ్ సమయంలో తజ్మిన్ బ్రిట్స్ కొద్దిసేపు మైదానం నుంచి నిష్క్రమించింది. కానీ తర్వాత ఆమె తిరిగి వచ్చి జట్టును విజయపథంలో నడిపించడానికి తన శాయశక్తులా ప్రయత్నించింది. కెప్టెన్ లారా వొల్వార్డ్ 43 పరుగులు చేయగా.. తజ్మిన్ బ్రిట్స్ 107 బంతుల్లో 109 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ ఆమె 13 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టింది.

ఒకే ఓవర్ లో మూడు వికెట్లు పడగొట్టిన స్నేహ్ రాణా

దక్షిణాఫ్రికా గెలవడానికి చివరి 18 బంతుల్లో 28 పరుగులు అవసరం. వారి వద్ద ఇంకా 5 వికెట్లు మిగిలి ఉన్నాయి. తర్వాత భారత కెప్టెన్ స్నేహ్ రాణాకు బంతిని అందించింది. స్నేహ్ రాణా అద్భుతాలు చేసింది. ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఇబ్బందుల్లో పడేసింది. ఈ ఓవర్‌లో మూడు వికెట్లు తీయడంతో పాటు, స్నేహ్ రాణా మ్యాచ్‌లో మొత్తం 5 వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచింది. దక్షిణాఫ్రికా జట్టు పూర్తి 50 ఓవర్లు కూడా ఆడలేకపోయింది మరియు 49.2 ఓవర్లలో 261 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విధంగా భారతదేశం ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ను 15 పరుగుల తేడాతో గెలుచుకుంది.

# అవార్డుకు ఇదే రైట్ టైం..



తనకు సరైన సమయంలోనే పద్మ భూషణ్ వచ్చిందని బాలకృష్ణ అన్నారు. సోమవారం డిల్లీలో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి పంచెకట్టులో వచ్చిన ఆయన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. “చాలా సంతోషంగా ఉంది. నా అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. నాకు ఈ అవార్డు ఎప్పుడో రావాల్సిందని కొందరు అభిమానులు అభిప్రాయ పడుతుంటారు. వారికి నేను చెప్పే సమాధానం ఒక్కటే.. నాకు సరైన సమయంలోనే పద్మభూషణ్ వచ్చింది. నేను నటించిన నాలుగు సినిమాలు వరుసగా సూపర్ హిట్‌గా నిలిచాయి. క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించి 15 సంవత్సరాలు అయింది. ముఖ్యంగా నేను సినీ కెరీర్ ప్రారంభించి 50 ఏళ్లు పూర్తయింది. అందుకే ఈ ఏడాది నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా ఎంతోమందికి ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు ప్రకటించిన ‘పద్మభూషణ్’ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతులమీదుగా స్వీకరించారు.

## జోసెఫ్.. రీమేక్‌లో సన్నీ!

బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ రీసెంట్‌గా ‘జాట్’ మూవీతో మీడియం రేంజ్ సక్సెస్ అందుకున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని తెరకెక్కించిన యాక్షన్‌ఎంటర్‌టైనర్‌లో సన్నీడియోల్ తన యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పుడు సన్నీడియోల్ ఓ రీమేక్ చిత్రంలో నటిస్తున్నాడు. 2018 లో మలయాళంలో వచ్చిన ‘జోసెఫ్’ చిత్రాన్ని ఆయన ‘సూర్య’ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాను తెలుగులో హీరో రాజశేఖర్ ‘శేఖర్’ టైటిల్‌తో రీమేక్ చేశారు. అయితే, టాలీవుడ్‌లో ఈ మూవీ దారుణంగా ఫెయిల్ అయ్యింది. ఇప్పుడు ఇదే సినిమాను సన్నీ చేస్తున్నాడని తెలుస్తోంది. మరి మంచి విజయాన్ని అందుకున్న సన్నీ డియోల్ ఇప్పుడు ఇలాంటి ఔట్ డేటెడ్ కథను ఎందుకు చేస్తున్నాడా.. అని అభిమానులు క్వొశ్చన్‌మార్క్ ఫేస్ పెడుతున్నారు. మరి ఈ రీమేక్‌తో ఆయన.. ఫెయిల్యూర్ టాక్‌ను మార్చి హిట్టు అందుకుంటాడేమో చూడాలి. కథను సన్నీ ఎలా డీల్ చేస్తాడో చూద్దాం.

## యూఎస్‌లో నాని ర్యాంపేజ్

నాచురల్ స్టార్ నాని హీరోగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన సాలిడ్ వైలెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం “హిట్ 3”. శైలేష్ సినిమా టిక్ యూనివర్స్ నుంచి వస్తున్న మూడో సినిమా ఇది. కాగా సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఇక నాని సినిమాలకి యూఎస్ మార్కెట్‌లో ఎంత స్ట్రాంగ్‌గా వసూళ్లు ఉంటాయనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అదే మరోసారి హిట్ 3 విషయం లో రివీల్ అయ్యిందని చెప్పొచ్చు. హిట్ 3 యూఎస్ నార్త్ అమెరికాలో ఇపుడు 3 లక్షల డాలర్స్ మార్క్‌ని కేవలం ప్రీ సేల్స్ లోనే రాబట్టేసి దూసుకెళ్తుంది. మరి ఈ చిత్రం ప్రీమియర్స్ సహా డే1కి ఏ రేంజ్ నెంబర్స్‌ని సెట్ చేస్తుందనేది వేచి చూడా ల్సిందే. ఇక ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా నాని నిర్మాతగా కూడా ఈ సినిమాకి వహిం చారు. అలాగే మే1న పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుంది.

## కిష్కింధపురి.. గ్లింప్స్ అదుర్స్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా రూపొందుతున్న ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ‘కిష్కింధపురి’. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. కౌశిక్ దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను మంగళ వారం విడుదల చేశారు. ఆద్యంతం ఆకట్టుకునే కథ, కథనాలతో సినిమాను తీర్చిదిద్దుతున్నట్టు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఆగస్టు లేదా సెప్టెంబరులో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## బ్లో అప్



ఐశ్వర్య మీనన్

## అభిమానికి ప్రీతి సారీ



బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఓ అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రీతి ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించారు. ఈ క్రమంలోనే అభిమాని ‘మీరు భాజపాలో చేరుతున్నారా?’ అని అడగ్గా.. దానికి ప్రీతి కాస్త కఠినంగా సమాధానమిచ్చారు. దీంతో నెట్టింట ఆమె తీరుపై విమర్శలు ప్రారంభమయ్యాయి. తాజాగా ఆ ప్రశ్న అడిగిన అభిమానికి ప్రీతి క్షమాపణలు చెప్పారు. ‘కొన్ని రోజుల క్రితం మీరు చేసిన పోస్ట్ చూస్తుంటే భవిష్యత్తులో భాజపాలో చేరతారేమో అనిపిస్తుంది. రాజకీయాల్లోకి వస్తారా? అని అడగ్గా..దానికి ప్రీతి సమాధానమిస్తూ.. “సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే.ప్రతిఒక్కరూ మనల్ని జడ్జ్ చేస్తారు. నేను గతంలో చెప్పినట్లు దేవాలయాలకు, కుంభమేళాలకు వెళ్తే దాని అర్థం భాజపాలో చేరతానని కాదు. విదేశాల్లో ఉన్న సమయంలో దేశం విలువ నాకు తెలిసింది. అందరి కంటే నేను ఇప్పుడు భారత్‌ను, భారతీయ సంస్కృతిని ఎక్కువగా గౌరవిస్తున్నాను” అని అన్నారు. ఈ చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా? అని కొందరు విమర్శించారు. దీంతో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు. “నా సమాధానం మీకు కఠినంగా అనిపిస్తే నన్ను క్షమించండి. మీప్రశ్న చూసి అసహనానికి గురయ్యాను. నేను విదేశాల్లో ఉంటున్నందుకు నా పిల్లలు భారతీయతను మర్చిపోకూడదు కదా..!అందుకే వారికి దేశగొప్పతనం తెలియాలని దేవాలయాలకు తీసుకెళ్తాను. దురదృష్టవశాత్తూ నేను ఈ విషయంలో ప్రతిసారీ విమర్శలు ఎదుర్కొంటున్నాను. దీన్ని రాజకీయం చేస్తున్నారు. అందుకే. అలా మాట్లాడాను. మీరంటే నాకు ఎప్పుడూ గౌరవమే” అని ఆ అభిమానికి వివరణ ఇచ్చారు.

## డ్రాగన్‌లో రష్మిక స్పెషల్ సాంగ్



ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. పైగా ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో మేకర్స్ ఓ స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశారన్న కథనం ఇండస్ట్రీలో తెగ చక్కర్లు కొడుతోంది. పైగా ఈ స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ కూడా వినిపిస్తోంది. వరుస హిట్లతో టాప్‌గేర్‌లో దూసుకుపోతున్న క్రేజీ బ్యూటీ ‘రష్మిక మందాన’ ఈ మూవీలో స్పెషల్ సాంగ్‌లో కనిపించనుందనే వార్త ఇండస్ట్రీలో గట్టిగానే వినిపిస్తోంది. మరి ఈ వార్తలో ఎంత వాస్తవం ఉందో చూడాలి. ఇక ఈ మూవీ టైటిల్ ‘డ్రాగన్’ అని చాలాకాలంగా ప్రచారంలో ఉంది. ఐతే, ‘డ్రాగన్’ సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ఫుల్ ఫోకస్ పెట్టాడట. ఎన్టీఆర్‌కు ద బెస్ట్ ఇస్తానని ఇప్పటికే చెప్పాడు కూడా. అందుకే, సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## ఓటీటీలోకి 28 డిగ్రీ సీ

మన తెలుగు ఆడియెన్స్‌కి మంచి క్రేజీ థ్రిల్లింగ్ ట్రీట్‌ని అందించిన పలుచిత్రాల్లో సత్యం రాజేష్ నటించిన సూపర్ నాచురల్ థ్రిల్లర్ చిత్రం ‘పొలిమేర’. అయితే ఈ చిత్రాన్ని దర్శకుడు అనీల్ విశ్వనాథ్ తెరకెక్కించి మంచిపేరు తెచ్చుకున్నాడు. అతనినుంచి వచ్చిన మరో ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రమే ‘28 డిగ్రీ సెల్సియస్’. యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు నవీన్‌చంద్ర నటించిన ఈ చిత్రం ఈ నెల లోనే విడుదల అయ్యింది. అయితే పొలిమేర రేంజ్‌లో ఆడియెన్స్‌ని థ్రిల్ చేయలేక పోయింది కానీ ఒకసారి చూడొచ్చు అన్న ఫీల్‌ని ఇచ్చింది. ఇక ఈ చిత్రం ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది.

ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. సో,ఈ సినిమా నేటినుంచి అమెజాన్ ప్రైమ్‌లో అందుబాటులోకి వచ్చింది. మరి ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో మిస్సై న వాళ్లు.. ఇంట్లో కూర్చుని తీరిగ్గా సినిమా ఆస్వాదించొచ్చు.